జాతీయ తెలుగు దినపత్రిక

RNI - TGTEL/25/A0348

# సందేశ టైమ్స్

నిజం దాగదు - వార్త ఆగదు

తెలుగు పత్రికా రంగంలో నూతనంగా అడుగుపెట్టి విశేష ప్రజాదరణతో ముందుకు సాగుతున్న మన 'సందేశం టైమ్స్' తెలుగు దిన పత్రికలో పని చేయుటకు రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి స్టాఫ్ రిపోర్టర్స్ కావలెను. అలానే మండల స్థాయి రిపోర్టర్స్ కావలెను.కొత్త వారికి అవకాశం కలదు

ఎడిటర్ : 90520 45435

PUBLISHED: TG & AP సంపుటి : 1 సంచిక: 127 మంగళవారం 30 సెప్టెంబరు - 2025 పేజీలు : 8 వెల 2 /-

Published from :Adilabad, Bhadradri Kothagudem, Hanumakonda, Hyderabad, Jagtial, Jangaon, Jayashankar Bhupalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahbubnagar, Mancherial, Medak, Medchal-Malkajgiri, Mulugu, Nagarkurnool, Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Ranga Reddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal, and Yadadri Bhuvanagiri.

# సరూర్ నగర్ భారీ బతుకమ్మకు రెండు గిన్నిస్ రికార్డులు

**అతిపెద్ద జానపద నృత్యంగా, అతిపెద్ద బతుకమ్మగా రికార్డులు**

**ఒకేసారి 1354 మంది మహిళలతో బతుకమ్మ వేడుక**

**హాజరైన మంత్రులు సీతక్క, జూపల్లి కృష్ణారావు, హైదరాబాద్ మేయర్ గద్వాల విజయలక్ష్మి**



(సందేశం టైమ్స్): తెలంగాణ సాంస్కృతిక ప్రతీక అయిన బతుకమ్మ పండుగ రెండు గిన్నిస్ రికార్డులను సొంతం చేసుకుంది. హైదరాబాద్ లోని సరూర్ నగర్ మైదానంలో నిర్వహించిన బతుకమ్మ ఉత్సవం ఈ ఘనత సాధించింది. అతిపెద్ద జానపద నృత్యంగా, అలాగే అతిపెద్ద బతుకమ్మగా ఈ కార్యక్రమం రికార్డు సృష్టించింది. గిన్నిస్ రికార్డు సాధన లక్ష్యంగా సరూర్ నగర్ స్టేడియంలో సోమవారం బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. ఈ వేడుకలో భాగంగా 63 అడుగుల ఎత్తయిన భారీ బతుకమ్మను ప్రత్యేకంగా రూపొందించారు. అనంతరం, ఒకేసారి 1354 మంది మహిళలు బతుకమ్మ ఆడారు. ఈ కార్యక్రమంలో మంత్రులు సీతక్క, జూపల్లి కృష్ణారావు, హైదరాబాద్ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క బతుకమ్మ పాట పాడి అందరినీ అలరించారు.

## 42 శాతం రిజర్వేషన్ వల్ల ఎవరికీ నష్టం జరగదు.. సహకరించండి: మంత్రి పొన్నం ప్రభాకర్



స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్‌కు సహకరించాలని విజ్ఞప్తి

రిజర్వేషన్‌లలో మార్పులు చేసుకోవడానికి రాజ్యాంగం అవకాశం కల్పించిందన్న మంత్రి

న్యాయపరంగా, చట్టపరంగా ముందుకు వెళతామన్న పొన్నం ప్రభాకర్

(సందేశం టైమ్స్): 42 శాతం రిజర్వేషన్ వల్ల ఎవరికీ నష్టం వాటిల్లదని, స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్‌లకు అందరూ సహకరించాలని తెలంగాణ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు. 50 శాతం రిజర్వేషన్ పరిమితి గురించి కొందరు అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని, మార్పులు చేసుకోవడానికి రాజ్యాంగం అవకాశం కల్పించిందని గుర్తుంచుకోవాలని ఆయన అన్నారు.

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయడానికి న్యాయపరంగా, చట్టపరంగా ప్రభుత్వం ముందుకు వెళుతుందని మంత్రి తెలిపారు. అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్లకు ప్రతిపక్ష పార్టీలు మద్దతు ఇచ్చాయని ఆయన గుర్తు చేశారు.

ఇప్పుడు మాట మార్చకుండా సహకరించాలని ఆయన కోరారు. అందరి మద్దతుతోనే స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ల అమలుకు ప్రభుత్వం ముందుకు వెళుతుందని ఆయన స్పష్టం చేశారు. ఇదే విషయాన్ని న్యాయస్థానంలో కూడా ప్రస్తావిస్తామని ఆయన అన్నారు.

## కాంగ్రెస్ పాలిట బ్రహ్మాస్త్రంలా 'బాకీ కార్డు'లు - కేటీఆర్




(సందేశం టైమ్స్): తెలంగాణలో రాజకీయ వేడి పెరుగుతున్న తరుణంలో బీఆర్ఎస్ పార్టీ మరోసారి దూకుడు పెంచింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన గ్యారంటీ కార్డులను గుర్తుచేసేందుకు బీఆర్ఎస్ "బాకీ కార్డులు" అనే కొత్త వ్యూహాన్ని తెరపైకి తీసుకువచ్చింది. ప్రజలకు వాగ్దానాలు చేసి అమలు చేయకపోవడంపై కాంగ్రెస్‌ను నిలదీయడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని బీఆర్ఎస్ చేపట్టింది. బాకీ కార్డులు అంటే, కాంగ్రెస్ ఇచ్చిన హామీలలో ఇంకా నెరవేరని అంశాలను చూపిస్తూ ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేయడం. దీని ద్వారా ప్రభుత్వం మీద ప్రజల్లో అసంతృప్తి పెంచి, తమకు అనుకూల వాతావరణం సృష్టించుకోవాలన్నది బీఆర్ఎస్ యాజమాన్యం వ్యూహం.

కేటీఆర్ వ్యాఖ్యలు - ఎన్నికల సిద్ధత

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఈ వ్యూహాన్ని ప్రకటిస్తూ, "ఎన్నికలు ఏవైనా, ఎప్పుడైనా మేము ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నాం" అని తెలిపారు. "గల్లీ నుంచి ఢిల్లీ వరకు" ఎలాంటి ఎన్నికలైనా తమ పార్టీకి అనుకూలంగానే ఉంటాయని ధీమా వ్యక్తం చేశారు. బాకీ కార్డులు కాంగ్రెస్ పాలిట "బ్రహ్మాస్త్రం" అవుతాయని, ఈ కార్డులను ఇంటింటికీ తీసుకెళ్లి ప్రజల మద్దతును తిరిగి బీఆర్ఎస్‌కు తేవాలని కేటీఆర్ స్పష్టం చేశారు. ఈ వ్యాఖ్యలు బీఆర్ఎస్ పార్టీ తమ కేడర్‌లో ఉత్సాహాన్ని నింపడమే కాకుండా, కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలకు బలం చేకూర్చేలా ఉన్నాయి.

ప్రజల్లో కెసిఆర్ కు మద్దతు సంకేతాలు

కేటీఆర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రజల్లోా నాయకత్వంపై ఇప్పటికీ విశ్వాసం ఉందని, ఆయనను తిరిగి అధికారంలోకి తీసుకురావాలనే ఆలోచన కనిపిస్తోందని అన్నారు. బీఆర్ఎస్ దృష్టిలో ఈ బాకీ కార్డుల ప్రచారం కేవలం విమర్శలకే కాకుండా, కేంసీఆర్ పాలనలో జరిగిన అభివృద్ధిని గుర్తుచేసే ఒక పద్ధతి కూడా. ప్రజల్లో గత పాలనపై ఉన్న నమ్మకాన్ని ప్రస్తుత అసంతృప్తితో కలిపి తిరిగి తమ బలాన్ని పెంచుకోవాలనే ఆలోచన బీఆర్ఎస్‌లో కనిపిస్తోంది. ఈ క్రమంలో బాకీ కార్డుల ప్రచారం రాబోయే స్థానిక సంస్థలతో పాటు ఇతర ఎన్నికల్లోనూ కీలక పాత్ర పోషించే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

## ఎమ్మెల్యేల ఫిరాయింపు కేసు.. మొదటి రోజు ముగిసిన విచారణ

(సందేశం టైమ్స్) : పార్టీ ఫిరాయింపుల ఎమ్మెల్యేలకు సంబంధించిన కేసుపై మొదటి రోజు స్పీకర్ విచారణ ముగిసింది. ఇవాళ తన చాంబర్?లో శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ప్రత్యక్ష విచారణ చేపట్టారు. ఉదయం 11 గంటల నుంచి ఈ విచారణ కొన సాగింది. ఇవాళ విచారణకు ఫిరాయింపు ఆరోపణలు ఎదుర్కొంటున్న లు ప్రకాశ్ గౌడ్, కాలే యాదయ్య, బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, గూడెం మహిపాల్ రెడ్డితో పాటు వారి తరఫు న్యాయవాదులు హాజరయ్యారు.

## బీఆర్ఎస్ కోసం 20 ఏళ్ల జీవితం దారబోశా: కవిత

లండన్ (సందేశం టైమ్స్): తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు. సోమవారం లండన్ లో నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. తన వెనుక ఏ జాతీయ పార్టీ లేదని అన్నారు. 20 ఏళ్లు తాను బీఆర్ఎస్ పార్టీ కోసం కష్టపడ్డాను అని చెప్పారు. కొందరిలో స్వార్థం మొదలైందని, వాళ్ల స్వార్థంతోనే కోట్లాది మందిని బాధపెడుతున్నారని అన్నారు. వాస్తవాలు మాట్లాడినందుకే నన్ను పార్టీ నుంచి బయటకు పంపించారని కీలక వ్యాఖ్యలు చేశారు.

## తెలంగాణకు ప్రత్యేక స్థానం తెచ్చిన పండగ బతుకమ్మ: ఎమ్మెల్యే హరీశ్ రావు



సిద్దిపేట,(సందేశం టైమ్స్) : ప్రపంచంలోనే తెలంగాణకు ప్రత్యేక స్థానాన్ని తెచ్చిన పండగ.. బతుకమ్మ అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు తెలిపారు. ప్రపంచంలో పువ్వులను పూజించే గొప్ప సంస్కృతి తెలంగాణలోనే ఉందని ఆయన పేర్కొన్నారు. దసరా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం కొండపాక మండలం మర్పడ్గ శ్రీ విజయ దుర్గా సమేత శ్రీ సంతాన మల్లిఖార్జునస్వామివారిని ఆయన దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఎమ్మెల్యే హరీష్ రావు మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమ ప్రస్థానంతోపాటు ప్రత్యేక రాష్ట్ర సాధనతో ఈ పండుగలు విశ్వ విఖ్యాతమయ్యాయని చెప్పారు. బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ ఉద్యమం ఎప్పుడు ప్రారంభమైందో.. నాటి నుంచి ఈ బతుకమ్మకు చాలా గొప్ప గుర్తింపు వచ్చిందని ఈ సందర్భంగా హరీశ్ గుర్తు చేశారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో బతుకమ్మని రాష్ట్ర పండుగగా జరుపుకున్నామన్నారు.ఏ దేశంలో ఉన్నా.. ఎక్కడున్నా తెలంగాణ వాళ్లు చాలా గొప్పగా ఈ బతుకమ్మ పండగను జరుపుకుంటారని వివరించారు. ఈ పండుగ వెనుక సైన్స్ కూడా ఉందన్నారు. కొత్తగా వచ్చిన వర్షపు నీటిలో కీటకాలు ఉంటాయని.. వాటిని శుభ్రం చేయటం కోసం తంగేడు, గునుగు పువ్వులను నీటిలో వేస్తారన్నారు. దీని వల్ల నీరు పరిశుభ్రమవుతుందని తెలిపారు. అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని తాను ప్రార్థించానన్నారు. ఈ రాష్ట్రం ఇంకా అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని కోరుకున్నానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు మాజీ మంత్రి హరీశ్ రావు తెలిపారు.

## స్థానిక ఎన్నికల్లో గులాబీ జెండా ఎగురవేస్తాం: కేటీఆర్




హైదరాబాద్,(సందేశం టైమ్స్) : స్థానిక సంస్థల ఎన్నికల కు తాము సిద్ధమేనని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు స్పష్టం చేశారు. స్థానిక ఎన్నికల్లో గులాబీ జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణలో వాతావరణం బీఆర్ఎస్‌కు అనుకూలంగా ఉందని ఉద్ఘాటించారు. ఇవాళ(సోమవారం) తెలంగాణ భవన్‌లో కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు టీటీడీపీ నేత ప్రదీప్ చౌదరి. గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు కేటీఆర్. ఈ సందర్భంగా కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. 6 గ్యారెంటీల పేరుతో కాంగ్రెస్ చేసిన గారడీని ప్రజలు మర్చిపోలేదని చెప్పుకొచ్చారు.

## కేటీఆర్‌కు మంత్రి జూపల్లి కృష్ణారావు సవాల్

హైదరాబాద్,(సందేశం టైమ్స్): తెలంగాణ రాష్ట్ర రాజకీయాలు ఆసక్తికరంగా కొనసాగుతున్నాయి. ప్రతిపక్ష, అధికారపక్షాల నాయకుల మధ్య మాటల యుద్ధాలు బీకర స్థాయికి చేరుకున్నాయి. నాయకుల సవాళ్లు ప్రతి సవాళ్ల మధ్య రాష్ట్ర రాజకీయాలు అట్టుడుకుతున్నాయి. ఈ నేపథ్యంలో తాజాగా.. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు మంత్రి జూపల్లి కృష్ణారావు సవాల్ విసిరారు. పాలమూరు రంగారెడ్డిపై కేటీఆర్ చెప్పినవన్నీ అబద్ధాలే అని తెలిపారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుపై ఎక్కడైనా తాను చర్చకు సిద్ధమని సవాల్ చేశారు. ఈ మేరకు ఆయన ఇవాళ(సోమవారం) మీడియాతో మాట్లాడారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుపై కేటీఆర్ అయినా హరీష్ రావు అయినా చర్చకు రావాలని మంత్రి జూపల్లి కృష్ణారావు సవాల్ విసిరారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో 90 శాతం పనులు పూర్తి చేసినట్లు నిరూపిస్తే తన పదవికి రాజీనామా చేస్తానని అన్నారు. లేదంటే మీరు రాజీనామా చేస్తారా..? అని ప్రశ్నించారు. తాను కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి వస్తుందో రాదో అన్నట్లు దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు.

# అక్రమ మైనింగ్ వ్యాపారాన్ని అడ్డుకునేది ఎవరు..?



## పలు మార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోని అధికారులు

## ఎలాంటి అనుమతులు లేకుండా జోరుగా

## కొనసాగుతున్న అక్రమ మైనింగ్ వ్యాపారం.

## అడుగంటి పోతున్న భూగర్భ జలాలు

సందేశం టైమ్స్:పుల్కల్ మండలం ప్రతినిధి 29సెప్టెంబర్ సంగారెడ్డి జిల్లా పుల్కల్ మండల పరిధిలోని ముదిమాణిక్యం గ్రామంలో మనింగ్ వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా వెదజల్లుతుంది ఇట్టి విషయాన్ని పలుమార్లు సంబంధిత మైనింగ్ శాఖ అధికారులకు విన్నవించిన ఏ ఒక్క అధికారి స్పందించిన పాపాన పోవడం లేదు కారణం మైనింగ్ అధికారులు మామూళ్ల మత్తులో మునిగిపోయి ఇక్కడ జరుగుతున్న మైనింగ్ వ్యాపారాన్ని అరికట్టడంలో పూర్తిగా విఫలం చెందా రా ని బిజెపి పుల్కల్ మండల అధ్యక్షులు నవీన్ అన్నారు అంతేకాకుండా సోమవారం నాడు కేంద్ర మైనింగ్ శాఖ మంత్రి వర్యులైన కిషన్ రెడ్డికి పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని సమర్పించారు ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ పుల్కల్ మండల కేంద్రంలోని ముదిమాణిక్యం గ్రామంలో మైనింగ్ వ్యాపారం విచ్చలవిడిగా నడుస్తుందన్నారు అంతే కాకుండా ఒక్కొక్క వ్యాపారి రెండు ఎకరాల భూమిని మైనింగ్ అధికారుల చేత అనుమతి తీసుకొని. పది ఎకరాల వరకు మైనింగ్ తవ్వకాలు జరిపించడం ఎంతవరకు సమంజసం అని ఆయన అన్నారు అంతే కాకుండా ముది మాణిక్యం గ్రామ శివారులోనే. కాకుండా ఇతర గ్రామాలైన బస్వాపూర్ నాదులాపూర్ కోడేకల్ తాడమన్నూర్ తదితర గ్రామాల్లో ఈ మైనింగ్ మాఫియా మూట తక్కువ ధరలకు రైతుల నుండి భూములను లీజుకు తీసుకొని అట్టి భూముల్లో తమకు ఇష్టం వచ్చినట్టుగా 200 గజాల లోతుల్లో నుంచి శుద్ధను తీసి ఇతర రాష్ట్రాలకు అధిక ధరలకు విక్రయించి అధిక లాభాలు పొందడమే కాకుండా ఇక్కడున్న రైతుల నోట్లో మన్ను పోస్తున్నారని ఆయన తీవ్రంగా మండిపడ్డారు ఇట్టి విషయాన్ని పలు మార్లు సంబంధిత మైనింగ్ అధికారులకు విన్నవించిన ఏ ఒక్క అధికారి ఇప్పటివరకు మైనింగ్ వ్యాపారుల పట్ల పట్టించుకోకపోవడం ఎంతవరకు సమంజసం అని ఆయన అన్నారు కావున ఇట్టి అక్రమ మైనింగ్ వ్యాపారాన్ని వెంటనే నిలిపివేయాలని కోరుతూ మైనింగ్ శాఖ మంత్రి అయిన కిషన్ రెడ్డి గారికి పలు డిమాండ్ తో కూడిన వినతి పత్రాన్ని ఆయన సమర్పించారు దీంతో మంత్రి స్పందిస్తూ అక్కడ జరుగుతున్న మైనింగ్ వ్యాపారాన్ని సంబంధిత అధికారులతో అక్కడ జరుగుతున్న మైనింగ్ వ్యాపారాన్ని పరిశీలించి అన్యాక్రాంతంగా మైనింగ్ వ్యాపారం కొనసాగిస్తున్న వారిపై చట్టరిత చర్యలు తీసుకుంటామని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి హామీ ఇచ్చారని ఆయన అన్నారు ఇకముందు మైనింగ్ అధికారులు అక్రమా మైనింగ్ వ్యాపా రూ లపై ఎలాంటి చర్యలు తీసుకుంటా రో వేచి చూడవలసిం దే.

# ఎస్సై మురళిని సన్మానించిన వెంకటేశం గౌడ్



సందేశం టైమ్స్:సంగారెడ్డి నియోజకవర్గ ఇన్చార్జి సెప్టెంబర్ 29 కౌడిపల్లి మండలం రాజిపేట కాంగ్రెస్ నాయకులు, గౌడ సంఘం అధ్యక్షుడు కాశమ్మ వెంకటేశం గౌడ్ కౌడిపల్లి ఎస్సై మురళిని శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం సద్దుల బతుకమ్మ సందర్భంగా రాజీపేటలో సోమవారం సద్దుల బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. దీనిలో భాగంగా ఎస్సై రాజి పేటకు వెళ్లారు. వినాయక యూత్ ఆధ్వర్యంలో యువకులు ఎస్ఐని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మన్నె కుమార్, గాండ్ల కృష్ణ, భాషయ్య, కొట్టంల నాగరాజ్, వెంకటేశం గౌడ్, వీరేష్ గుప్తా ఉన్నారు.

# ఘనంగా సద్దుల బతుకమ్మ పండగ




సందేశం టైమ్స్ న్యూస్ నారాయణాఖేడ్ ప్రతినిధి సెప్టెంబర్ 29: అల్లాదుర్గం మండలంలోని బహిరందిబ్బ గ్రామంలో ఆడవాళ్లు అందరూ కలిసి బతుకమ్మ పండుగ ఘనంగా జరుపుకున్నారు. పూలను పూజించే గొప్ప సంస్కృతి మనది. తొమ్మిది రోజులు పాటు ఆటపాటలతో బతుకమ్మను భక్తిశ్రద్ధలతో కొలుస్తూ . పోయిరా గౌరమ్మ మళ్ళీరా గౌరమ్మ అంటూ బతుకమ్మకు సెలవు పలికారు ఆడపడుచులందరూ. పండుగ రోజు ప్రత్యేక వాతావరణ తలుచుకుంటూ బతుకమ్మ నిమజ్జనం కార్యక్రమం పూర్తి చేశారు . కార్యక్రమంలో గ్రామ పెద్దలు యువకులు నాయకులు ప్రత్యేక పాత్ర పోషించారు.



# ఘనంగా శివంపేట మండలంలో బతుకమ్మ వేడుకలు.!!




సందేశం టైమ్స్ :సంగారెడ్డి నియోజకవర్గ ఇన్చార్జి సెప్టెంబర్ 29 శివంపేట మండలంలో వివిధ గ్రామాలలో ఘనంగా బతుకమ్మ వేడుకలు జరిగాయి. అందులో భాగంగా శివంపేట గ్రామంలో సాంప్రదాయాన్ని ప్రతిబింబించే బతుకమ్మ పండుగను భక్తి భావంతో జరుపుకుంటూ, మహిళల ఐక్యతను ప్రతిబింబించే ఈ వేడుకలను జరుపుకోవడం సంతోషంగా ఉందని ఆడపడుచులు అన్నారు. సోమవారం సద్దుల బతుకమ్మ సందర్భంగా నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి శివ్వంపేట మండలంలోని స్వగ్రామమైన గోమారంలో బతుకమ్మను అలంకరించారు. ప్రతీ సంవత్సరంలాగే బతుకమ్మ వేడుకల్లో భాగంగా ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి ఈ ఏడాది కూడా తన కుటుంబ సభ్యులందరితో కలిసి తీరొక్క పువ్వులతో బతుకమ్మను అలంకరించి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ సాంప్రదాయాన్ని ప్రతిబింబించే బతుకమ్మ పండుగను భక్తి భావంతో జరుపుకుంటూ, మహిళల ఐక్యతను ప్రతిబింబించే ఈ వేడుకలను జరుపుకోవడం సంతోషంగా ఉంటుందని అన్నారు. బతుకమ్మ పండుగ ద్వారా మన సంస్కృతి, సంప్రదాయాలు మరింత బలోపేతం అవుతాయని ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో శివంపేట మండలంలోని వివిధ గ్రామాల ఆడపడుచులు బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్నారు.

# జోగిపేటలో పబ్బతి హనుమాన్ దేవాలయం వద్ద శ్రీదేవి నవరోత్సవాలు



సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 29సెప్టెంబర్శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవములో బాగంగా జోగిపేట పబ్బతి హనుమాన్ దేవాలయం వద్ద నెలకొల్పిన శ్రీ భవానీ మాత మంటపంలో ఈ రోజు బి ఆర్ స్ పార్టీ నాయకులను ఆహ్వానించడం జరిగింది మధ్యాహ్నం 2 గంటలకు బి ఆర్ యస్ నాయకులు మాజీ ఏ మ్ సి చైర్మన్లు డి బి నాగభూషణం, మల్లిఖార్జున్, మాజీ ఎంపీపి రామ గౌడ్ బి ఆర్ యస్ నాయకులు చాపల వెంకటేశం, మహేష్ యాదవ్, రొయ్యల సత్యం, సాయిలు, అకుల శంకర్, దిలీప్ జైన్, రమణ, నర్సింలు మరియు ఏ యం సి మాజీ చైర్మన్ గంగా జోగినాథ్, దరియావ్ సింగ్ పూజ కార్యక్రమం లో పాల్గొన్నారు వీరికి ఉత్సవ కమిటీ నిర్వాహకులు పులుగు గోపాల్ సన్మానం చేశారు తదనంతరము జరిగిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమం లో పాల్గొన్నారు స్నేహ,సిరి, మాత యూత్ అధ్వర్యంలో ఘనంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవములు నిర్వహిస్తున్నారు ఈ రోజు అమ్మవారు సరస్వతి దేవి అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు ప్రతి రోజూ భారీ సంఖ్యలో భక్తులు హాజరు అయ్యి అమ్మవారి దర్శనం చేసుకుని తీర్థ ప్రసాదాలు అన్న ప్రసాదం స్వీకరిస్తున్నారు

# ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి స్వగృహంలో బతుకమ్మ వేడుకలు



సందేశం టైమ్స్:సంగారెడ్డి నియోజకవర్గ ఇన్చార్జి సెప్టెంబర్ 29 తెలంగాణ సాంప్రదాయాన్ని ప్రతిబింబించే బతుకమ్మ పండుగను భక్తి భావంతో జరుపుకుంటూ, మహిళల ఐక్యతను ప్రతిబింబించే ఈ వేడుకలను జరుపుకోవడం సంతోషంగా ఉంటుందని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి అన్నారు.సోమవారం సద్దుల బతుకమ్మ సందర్భంగా నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి శివ్వంపేట మండలంలోని స్వగ్రామమైన గోమారంలో బతుకమ్మను అలంకరించారు. ప్రతీ సంవత్సరంలాగే బతుకమ్మ వేడుకల్లో భాగంగా ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి ఈ ఏడాది కూడా తన కుటుంబ సభ్యులందరితో కలిసి తీరొక్క పువ్వులతో బతుకమ్మను అలంకరించి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ సాంప్రదాయాన్ని ప్రతిబింబించే బతుకమ్మ పండుగను భక్తి భావంతో జరుపుకుంటూ, మహిళల ఐక్యతను ప్రతిబింబించే ఈ వేడుకలను జరుపుకోవడం సంతోషంగా ఉ ంటుందని అన్నారు. బతుకమ్మ పండుగ ద్వారా మన సంస్కృతి, సంప్రదాయాలు మరింత బలోపేతం అవుతాయని తెలిపారు.

# సంపాదకీయం

## పదమై పలికింది జనహృదయం

గోరటి వెంకన్న కంటే ముందు చాలామంది వాగ్గేయకారులు మనకు ఉన్నారు. తనతో పాటు ప్రయాణంలో ఉన్న సమాకాలీన వాగ్గేయకారులూ గణనీయ సంఖ్యలో ఉన్నారు. ఐతే వెంకన్న దారి వేరు. వెంకన్న పాటలో కవిత్వం నిండి వుండటం, అతని కవిత్వంలో పాట లక్షణాలు అమరిపోవడం అతన్ని ఇతరులకన్నా విభిన్నంగా ఉంచింది. చాలామంది వాగ్గేయకారుల పాటల్లో పాడుకోవటానికి అనుగుణమైన వాక్యాలు ఉంటాయి. కానీ వాటిలో కవిత్వం ఉండదు. కొంతమందిలో కవిత్వం ఉంటుంది కానీ గాన యోగ్యత తక్కువ. గద్దర్ గేయాల్లో రెండూ కలిసిపోయిన కళను చూస్తాం. ఈ కళ గోరటి వెంకన్నలో మరింత ఉన్నతంగా లోతుగా కనిపిస్తుంది. గాన యోగ్యతకూ కవిత్వ గాఢతకూ మధ్య పదిలమైన సమన్వయం ఉంటుంది. ఈ సమన్వయ నేర్పరితనమే ఇతన్ని ఇతర వాగ్గేయకారుల కన్నా పది మెట్లు పైన ఉంచింది. %గోరటి వెంకన్న దృష్టిలో కళ అనేది సౌందర్యంలో మాత్రమే ఉండదు. విషయాల్ని విభిన్నంగా చూడగలిగే దృష్టిలో నిజమైన కళ ఉంటుంది. వాస్తవాలనూ, పరిసరాలనూ, ప్రకృతిలోని జీవజాలాన్నీ మనం చూసే దృష్టికి విభిన్నంగా చూడటం ద్వారా, అదే దృష్టి నుంచి చిత్రించడం ద్వారా ఒక అనూహ్యతనీ, తాజాతనాన్నీ, గోరువెచ్చనితనాన్నీ సాధించగలిగాడు గోరటి వెంకన్న. వీటికి తోడు కథనాత్మకతా, వర్ణనా చాతుర్యం, ప్రదర్శనాత్మకతలు ఇతని కళాస్వభావంలో ఇమిడిపోయాయి.ఏటిని నమ్ముకుని బతుకుతున్న 'కొంగమ్మ' గురించి రాస్తూ ఆ జీవిని చూసిన తీరు చూడండి: "ఒంటి కాలి మీద నిలిసి వాడుపుతో సేపను పట్టి/ గూటిలోని బిడ్డ కొరకు నోట కరుసుకొని పోతే/ దొంగ కొంగ జపమని నిందలంటగట్టె నరుడు/ ఏలెడంత పొట్ట మీద ఎందుకమ్మ ఇంత నింద/ నరుడు తప్ప పుడమిలోన కొంగమ్మా/ ఏ జీవి కపటమెరుగదమ్మ కొంగమ్మా/ కపటమున్న నరుడు కొంగమ్మా/ నీకు కపట మంటగట్టె కొంగమ్మా" %-% కొంగ ఆహారాన్వేషణకు మనిషి అంటగట్టిన స్వభావాన్ని ఉల్టాగా చూపటంలోని కళా కౌశల్యమిది.పల్లెల్లో ఎక్కడ చూసినా కనిపించే నల్ల తుమ్మ మీద రాసిన పాటలో తుమ్మ చెట్టంటే ఉండే తేలిక భావాన్ని పోగొట్టి దాని పట్ల ఆత్మీయత కలిగేట్లు చేయడంలోనూ ఇదే కళా మర్మం ఉంది: "ఓ నల్ల తుమ్మ పసిడి పూల కొమ్మ/ నీవు లేక పల్లె చిరునామ లేదమ్మ/ / గులకరాళ్ళ సవుక నేలలో మొలిసేవు/ గుట్టలు రాల్లున్న గుబురుగ పెరిగేవు/ పెట్టిపోతల కొరకు పెట్టుకోవు బెంగ/ మేక పంచకముంటె అదె నీకు సురగంగ/ కంచె లేకనే పెరిగి కంచె నీవయ్యేవు/ మంచెపై కాపుకు దాపు నీవయ్యేవు" %-% ఈ పాట పొందిన జనాదరణకు కారణం తుమ్మచెట్టు పట్ల వెంకన్న చూపిన భిన్నమైన దృష్టే. వెనకటికి జాన్ కీట్స్ అనే ఆంగ్ల కవి ఆకు రాలే కాలాన్ని అందమైన కాలంగా వర్ణించాడు. మేకల అరుపులలోనూ, క్రిమికీటకాల రొదలోనూ సంగీతాన్ని వినగలిగాడు. ఇక్కడ వెంకన్న ధోరణీ అదే.తన అసాధారణ దృష్టితో 'జీవబంధం'లోని తాత్త్వికతను ప్రశ్నల రూపంలో పండించిన వైనం మరింత అబ్బురం: "జీవుల పాడిసే గద్దనెందుకో/ దేవుని మోసే వాహనమంటివి/ బరువులు మోసే గాడిద సేవను/ మరిసి చులకన లాడుచుంటివి// కాటు వేసే ఆ పాముకెందుకో/ నాగదేవతని పూజ చేసెదవు/ పాలనిచ్చే ఈ బర్రె నెందుకో/ బడితపూజతో బాద పెడతవు" %-% ఇక్కడ వెంకన్న ఉపయోగించిన లాజిక్ పోయెటిక్ లాజిక్. ఈ లాజిక్ ద్వారా తల్లకిందుల వాదనల్ని తుత్తునియలు జేసి ఆరోగ్యకరమైన తర్కాన్ని ప్రవేశపెడతాడు. ఓపికుంటే పై వాక్యాల సింబాలిక్ అర్థాన్ని కూడా రాబట్టవచ్చు. ఈ దేశంలో పాడిసే గెద్దలెవరో కరిచే పాములెవరో %-% గాడిద సేవ ఎవరిదో, పాలిచ్చే బర్రె ఎవరో తెలుసుకోవడం కష్టమేమీ కాదు.వెంకన్న కవితా తర్కం అంటరానితనాన్ని ఎంత విభిన్నంగా కడిగిపారేసిందో ఇక్కడ చూడండి: "చాయ తాగితే గ్లాసులు/ మైలపడినవంటివి/ మొక్కినందుకే దేవుని/ మహిమ తొలిగెనంటివి/ గుడిలోకి వచ్చినరని/ గుడినే వెలి వేస్తివి/ గాలి పీల్చి వదిలిరి/ గాలిని వెలివేస్తవ/ వెలుగులో నడ యాడిరని/ పొద్దును వద్దంటవ/ నేలకు సెమటొమ్పిరని/ గింజల తిననంటవ" %-% ఇక్కడ కబీర్, తుకారం ధోరణిని పరాకాష్ఠకు తీసుకెళ్లాడు వెంకన్న.అతని గేయ కవిత్వం %-% కవిత్వ గేయం అపారమైన వస్తు వైవిధ్యాన్నీ, విస్తృతినీ కలిగి ఉంది. దళిత బహుజన ఆకాంక్షలూ ఆరాటలూ పోరాటాలూ ఇతని అక్షరాల్లో ఒదిగిపోయాయి. వామపక్ష, విప్లవ ఉద్యమాల సానుకూలతా చోటు చేసుకుంది. గ్లోబలైజేషన్ తెచ్చిన ముప్పును పుక్కిటబట్టిన లెక్కలేనన్ని ఉదంతాలూ వెంకన్న వ్యక్తీకరణలో ఉన్నాయి. అన్నిటికీ మించి పల్లె తెలంగాణ స్వప్నలిపిని గొప్పగా రికార్డు చేయగలిగాడు: "తల్లీ తెలంగాణమా తనువెల్ల మాగాణమా/ పురి విప్పిన గానమా పూసిన పున్నాగమా/ గర్భాన సింగరేణి గళమున మధురవేణి/ తరుల పూలతోని కురులల్లుకున్న రాణి"%-% అని ఓ పక్క పలుకుతూనే %-%"సేతానామేడుందిరా/ తెలంగాణ సేలన్ని బీడాయెరా/ భూకంపమొచ్చి భూమి పగిలినట్టు/ రేగళ్ళు సవుకలు నెర్రెలొచ్చినాయి/ ఎర్రని దుక్కులు ఇసుక దుబ్బలాయె/ ఉసుక భూములన్ని ఉత్త దుమ్మయి పాయె/ మెదిమ గడ్డలు గూడరా తెలంగాణ/ లొట్టిమొద్దు లాయియెరా... ఓరన్న" %-% అని మరోపక్క వాపోయాడు.వెంకన్న రాసిన 'పల్లె కన్నీరు పెడుతుంది' పాట అమితమైన జనాదరణ పొందింది. ప్రపంచీకరణ పల్లెటూళ్లను విధ్వంసం చేసిన తీరును కదిలించే రీతిలో కళ్ళకు కడుతుంది ఈ పాట. కులవృత్తులకు వచ్చిన ముప్పును గురించి నొచ్చుకుంటుంది. వృత్తుల విధ్వంసం పట్ల వెంకన్న ధోరణిని విమర్శించినవారు ఉన్నారు. గ్రామ వ్యవస్థల్లో కులవృత్తులను వైభవీకరించడమంటే కులపీడనను సపోర్ట్ చేయడమే. కులవృత్తులు పోకుండా కుల నిర్మూలన జరగదు. విద్యను సాధనంగా చేసుకుని తరువాతి తరాలను వృత్తుల కబంధ హస్తాల నుంచి కాపాడుకోవాలని అంబేద్కర్ చెప్పిన దానికి ఈ పాటలోని స్పిరిట్ వ్యతిరేకం అని విమర్శకులు అన్నారు. ఈపాట వచ్చిన కొత్తల్లో నేనూ అలాంటి విమర్శను చేశాను. అయితే వెంకన్న ఉద్దేశం వృత్తులు వుండాలని కాదు. తగిన ప్రత్యామ్నాయం లేకుండా వృత్తులు పోతే ఉపాధి పోయినట్లే అనేది తన ఉద్దేశం. అందుకే మగింపులో ఈ వాక్యాలు: "వృత్తులు కూలే ఉపాధి పాయె/ ప్రత్యామ్నాయ్యం లేకనె పాయె/ కూలిన బతుకులు నిలుపుటకైనా/ కుటీర పరిశ్రమలైన లేవు/ బహుళ జాతి కంపెనీల మాయలోన మాయన్నలారా/ భారత పల్లెలు నలిగిపోయి కుమిలె ఓ అయ్యలారా". ముగింపు ఇలా స్పష్టంగా ఉన్నప్పటికీ ఆ పాటలో కవి నడక ఫ్యూడల్ విలువల దిశగా వెళ్లినట్లే అనిపిస్తుంది.'ఏకునాదం మోత' నుంచి 'వల్లంకి తాళం' వరకు ఐదు సంపుటాలుగా వెలువడిన వెంకన్న కవిత్వం అచ్చనైన దేశీయ కవిత్వం. లయ, ప్రాసలతో జనం భాషతో, పల్లె గోసతో, మేటి కళతో ఉత్తమ ప్రమాణాల్ని నెలకొల్పిన కవిత్వమిది.

## జెడ్పిటిసి రేసులో బీజేపీ అభ్యర్థిగా
## జి. మల్లికార్జున్



సందేశం టైమ్స్, సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 28 సెప్టెంబర్ 2025 సంగారెడ్డి జిల్లా వట్పల్లి మండలం మర్వెల్లి గ్రామానికి చెందిన బీజేపీ సీనియర్ నాయకుడు జి. మల్లికార్జున్, రాబోయే జెడ్పిటిసి ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థిగా పోటీ చేయనున్నట్లు ప్రకటించారు. గతంలో ఎంపీటీసీ మరియు సర్పంచ్ పదవులకు రెండు సార్లు పోటీ చేసిన మల్లికార్జున్, ఓటమి చెందినా రాజకీయపరంగా విరామం లేకుండా బీజేపీతో తన అనుబంధాన్ని కొనసాగిస్తూ పార్టీ కార్యకలాపాల్లో చురుకుగా పాల్గొంటూ వస్తున్నారు. "నాకు బీజేపీ పార్టీపై పూర్తి నమ్మకం ఉంది. ప్రజలకు సేవ చేయాలన్న నిశ్చయంతోనే ఈసారి జెడ్పిటిసి పోటీకి సిద్ధమవుతున్నాను," అని మల్లికార్జున్ మీడియాతో మాట్లాడారు. ప్రస్తుతం జిల్లాలో బీజేపీ బలపడే ప్రయత్నాల్లో ఉన్న సందర్భంలో, మల్లికార్జున్ అభ్యర్థిత్వం పార్టీకి మరింత బలం చేకూర్చుతుందన్న అభిప్రాయం స్థానిక నాయకులలో వ్యక్తమవుతోంది.

## నారాయణఖేడ్ నూతన ఎస్ఐ గా
## రాసుల శ్రీశైలం




లసందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి

29సెప్టెంబర్ సంగారెడ్డి జిల్లానారాయణఖేడ్ నియోజకవర్గంలో నారాయణఖేడ్ మండలంలోని నారాయణఖేడ్ కు నూతన ఎస్ఐ రాసుల శ్రీశైలం సోమవారం విధుల్లో చేరారు. పటాన్ చెరు పోలీస్ స్టేషన్ నుండి బదిలీ పై వచ్చారు.ఇది వరకు నారాయణఖేడ్ ఎస్ఐ గా విధులు నిర్వహించిన విద్య చరణ్ రెడ్డి పటాన్ చెరు ఎస్ఐ గా బదిలీపై వెళ్ళాడు.జిల్లా ఎస్పీ ఉత్తర్వుల మేరకు మేరకు తాజాగా నారాయణఖేడ్ ఎస్ఐ రాసుల శ్రీశైలం సోమవారం విధుల్లో చేరారు.

## పెద్దారెడ్డిపేట్ లో ఘనంగా సద్దుల
## బతుకమ్మ సంబరాలు









సందేశంటైమ్స్: అందోల్ నియోజకవర్గం ప్రతినిధి 29సెప్టెంబర్ సంగారెడ్డి జిల్లాబతుకమ్మ పండుగ ప్రకృతిని ఆదరించే పెద్ద పండుగ పూలు బాగా వికసించే కాలంలో జల వనరులు సమృద్ధిగా పొంగి పొరలే సమయంలో బతుకమ్మ పండుగ వచ్చి భూమితో జలంతో మానవ సంబరంగా జరుపుకోబడుతుంద. ఈ సంబరాలు జరుపుకునే వారం అంతటా శ్రీలు బొడ్డెమ్మ ను బతుకమ్మతో పాటు చేసే నిమజ్జనం చేస్తారు. బతుకమ్మ పండుగ తొమ్మిది రోజులపాటు జరుపుకుంటారని అందరికీ తెలిసిన విషయమే కానీ ఆ తొమ్మిది రోజులు విశిష్టత గురించి. గౌరీ అమ్మవారికి తొమ్మిది రకాల పూలను సమర్పిస్తారు. బంతి, చామంతి, తంగేడి, రుద్రాక్ష, కుంబాడి, వీర, మందారం, గడ్డిపూలు మొదలగు వాటిని బొమ్మరించి రంగురంగుల పూలతో బతుకమ్మను పేర్చి దానిపై పసుపు ముద్దను ఉంచుతారు. దీనినే బతుకమ్మ దేవత గౌరమ్మగా ఎంతో భక్తితో కొలుస్తారు. బతుకమ్మ పండుగను మానవాళికి ప్రకృతికి మధ్య ఉన్న సంబంధాలనుతెలిపే పండుగ బతుకమ్మ పండుగను చెప్పుకుంటారు. మనుషులందరికీ ప్రకృతితో విడదీయరాని బంధం ఉందని ప్రతి ఒక్కరూ ఎంతో ప్రకృతికి దగ్గరగా ఈ పండుగను జరుపుకుంటారు. కుటుంబాన్ని పాడిపంటలను చల్లగా చూడాలంటూ ఆ తల్లిని వేడుకుంటారు. ఇప్పటివరకు బతుకమ్మ పండుగకు సంబంధించిన చాలా కథలు ప్రాచుర్య%శీ%లో ఉన్నాయి అందులో ముఖ్యమైనదిగా ఎక్కువమంది చెప్పుకునేది మాత్రం పూర్వం ఒక బాలిక కొంతమంది భూస్వాముల అకృత్యాలను ఎదిరించి వీర మరణం పొందింది. ఆ వీరమాతకు ఊరి ప్రజలు చిరకాలం బతుకమ్మ అని దీవించి సంబరాలు జరుపుతూ వచ్చారు. అందుకే ఈ పండుగ ముఖ్యంగా స్త్రీలకు సంబంధించిందిగా సంబరాలు జరుపుకుంటారు. మొత్తం తొమ్మిది రోజులు పాటు తొమ్మిది పేర్లతో బతుకమ్మ పూజలు అందుకుంటుంది.

## గ్రామపంచాయతీ,
# ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల కోడ్ అమల్లోకి
## ప్రజావాణి కార్యక్రమం నవంబర్ 11 వరకు రద్దు
## కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్




సూర్యాపేట, సెప్టెంబర్ 29 (సందేశం టైమ్స్):జిల్లాలో గ్రామపంచాయతీ, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చినందున అధికారులు తప్పనిసరిగా ఎన్నికల కమిషన్ ఆదేశాలకు లోబడి పనిచేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ స్పష్టం చేశారు.సోమవారం జిల్లా సమీకృత కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించిన కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులోకి వచ్చిన నేపథ్యంలో ఇకపై కొత్త పథకాల మంజూరు, శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు, గ్రౌండింగ్ వంటి కార్యక్రమాలు చేపట్టరాదని తెలిపారు. ప్రజాప్రతినిధులతో అధికారిక సమావేశాలు, సమీక్షలు కూడా నిషేధితమని పేర్కొన్నారు. అయితే ఇప్పటికే కొనసాగుతున్న ప్రభుత్వ పథకాలు అమలులో ఉంటాయని, తాగునీరు, వైద్యం వంటి అత్యవసర సేవలు మాత్రం మినహాయింపులో ఉంటాయని తెలిపారు.ఎన్నికల కోడ్ దృష్ట్యా జిల్లాలో రాజకీయ పార్టీలకు, ప్రభుత్వ పథకాల ప్రచారానికి సంబంధించిన హోర్డింగులు, పోస్టర్లు, బ్యానర్లు ఎక్కడా లేకూడదని ఆయన ఆదేశించారు.అలాగే వచ్చే సోమవారం నుండి నవంబర్ 11 వరకు ప్రజావాణి కార్యక్రమం రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ కాలంలో వినతులను సమర్పించేందుకు జిల్లా కేంద్రానికి రాకూడదని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో పీడీ హౌసింగ్ సిదార్థ్, సిపిఓ కిషన్, డిఏఓ శ్రీధర్ రెడ్డి, డిసిఓ పద్మ, సంక్షేమ అధికారులు దయానంద రాణి, శంకర్, శ్రీనివాస్, నరసింహారావు, సూపరింటెండెంట్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.



# పుల్కల్ మండలంలో బతుకమ్మ వేడుకలు

## బతుకమ్మ వేడుకలకు అన్ని ఏర్పాట్లు చేసిన ఆయా గ్రామాల నాయకులు




సందేశం టైమ్స్:పుల్కల్ మండలం ప్రతినిధి 29సెప్టెంబర్ సంగారెడ్డి జిల్లాతెలంగాణ రాష్ట్రంలో బతుకమ్మ పండుగ చాలా పెద్దది అయినప్పటికీ పాలకుల నిర్లక్ష్యం వల్ల అట్టి బతుకమ్మ పండుగకు అధికారికంగా నిర్వహించకపోవడం దురదృష్టకరం తెలంగాణ ఆడపడుచులకు ఈ బతుకమ్మ పండుగ ఎంతో గొప్పది. బతుకమ్మ పండుగను పురస్కరించుకొని గత వారం రోజుల నుండి ఆయా గ్రామాల ప్రజలు చేలుక చేనుల్లో లేచే గునుగు పువ్వు గురించి గత వారం రోజుల నుండి అష్ట కష్టాలు పడ్డారు అయినా కూడా అట్టి పువ్వు దొరకని కొందరు మార్కెట్లలో దొరికే,బంతిపూలు,టేకు పువ్వు, వివిధ రకాల పువ్వులను అధిక ధరలు వెచ్చించి తెచ్చారు.ప్రతి గ్రామంలో ఊరి నడిబొడ్డున బతుకమ్మలను ఆడేందుకు ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు,మాజీ సర్పంచులు,మాజీ ఎంపిటిసిలు, మాజీ ఉపసర్పంచ్ లు, మాజీ వార్డు సభ్యులు, అధికార పార్టీ నాయకులు వివిధ యువజన సంఘాల నాయకులు పండుగకు కావలసిన అన్ని ఏర్పాట్లను తమ స్వంత ఖర్చులతో పూర్తి చేశారు. బతుకమ్మ పండుగకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని రకాల ఏర్పాట్లను పూర్తి చేశామని పలు గ్రామాల నాయకులు యువజన సంఘాల నాయకులు అన్నారు దీంతో బతుకమ్మ పండుగ ను అన్ని గ్రామాల మహిళలు ఆట పాటలతో చిందులు వేస్తూ బతుకమ్మ పండుగను అంగరంగ వైభవంగా జరుపుకోవాలని ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు యువజన సంఘాల నాయకులు అన్నారు.

# కాలువల్లో కదలని మురుగు

బత్తలపలిసెప్టెంబర్ 29 (సందేశం టైమ్స్): అడుగడుగునా అపరిశుభ్రత తాండవిస్తోంది. దోమలు వృద్ధిచెంది ప్రజలు జ్వరాలతో బాధపడుతున్నారు. అయినా అధికారులు పట్టించుకోవడం లేదని ఆయా కాలనీల వాసులు మండిపడుతున్నారు. మండలకేంద్రమైన బత్తలపల్లిలోని టీచర్స్ కాలనీ, ఎస్సీ కాలనీ, మైనార్టీ కాలనీలలో ఈ పరిస్థితి నెలకొంది. డ్రైనేజీ కాలువలు చెత్త చెదారంతో పూడిపోయాయి. మురుగు ముందుకు కదలక నిల్వ ఉంటోంది. దీంతో దోమలు వృద్ధి చెంది, ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారు. డ్రైనేజీ కాలువలను నెలలు గడిచినా శుభ్రం చేయడం లేదన్నారు. నిల్వ ఉన్న మురుగుతో వెదజల్లుతున్న దుర్వాసన భరించలేక పోతున్నా మని ఆయా కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నెల రోజులుగా దోమల దాడితో పలువురు జ్వరాల బారిన పడుతున్నారు. ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లి రూ. వేలు ఖర్చుచేసుకుంటున్నామని, అయితే వైద్య సిబ్బం ది ఇటు వైపు చూడడం లేదని ప్రజలు వాపోతున్నారు. డబ్బులు ఇచ్చిన వారి ఇళ్లు, హోటళ్లు, చికెన సెంటర్లు, దుకాణాల వద్దే పంచాయతీ కార్మికు లు శుభ్రం చేస్తున్నారని, మిగిలిన ప్రాంతాలను పట్టించుకోవడం లేదనే ఆరోపణలు



వినవస్తున్నాయి. ఈ విషయం తెలిసినా అధికారులు తెలియనట్లు నిమ్మకుండిపోతున్నారని మండిపడుతున్నారు. పైగా పంచాయతీ కార్మికులు కాలువలను శుభ్రం చేయడం, బ్లీచింగ్ చల్లడం, ఈ కాలనీల్లో ఫాగింగ్ చేయడం మరిచిపోయారని అంటున్నారు. ఫాగింగ్ చేయక దాదాపు ఎనిమిదేళ్లు అవుతోందంటున్నా రు. గతంలో టీడీపీ హయాంలో మాత్రమే ఫాగింగ్ చేశారని ఆ తరువాత ఇటువైపు తొంగి చూడలేదని చెబుతున్నారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు తమ కాలనీల గురించి పట్టించుకోకుండా చిన్న చూపు చూస్తున్నారని వారు విమర్శిస్తున్నారు.

# హైదరాబాద్ క్రైమ్ రివ్యూ మీటింగ్ -

# నేరాల నియంత్రణలో విశేష ఫలితాలు



హైదరాబాద్, సెప్టెంబర్ 29: హైదరాబాద్ పోలీస్ కమిషనర్ శ్రీ సి.వి. ఆనంద్, ఐపీఎస్ ఆధ్వర్యంలో ఈ రోజు క్రైమ్ రివ్యూ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సీనియర్ అధికారులతో సమావేశమై ఆయన ప్రసంగించారు.

ఈ సంవత్సరం మొత్తం నేరాల రేటు 17 శాతం తగ్గడం విశేషమని సీపీ తెలిపారు. ముఖ్యంగా:ప్రాపర్టీ నేరాలు 26% తగ్గాయి, రికవరీ రేటు మెరుగుపడింది.సైబర్ నేరాలు 14% తగ్గాయి.శారీరక దాడుల కేసులు 15% తగ్గాయి.మహిళలపై నేరాలు 23% తగ్గాయి.అలాగే నగరంలో పండుగలు, ఊరేగింపులు, ప్రజా సమావేశాలు ఎటువంటి అంతరాయం లేకుండా శాంతియుతంగా జరిగేలా పోలీసు బలగం కృషి చేసిందని ఆయన అభినందించారు.పోలీసు అధికారుల సమష్టి కృషి వలన నగరంలో శాంతి, భద్రత వాతావరణం నెలకొన్నదని సీపీ సి.వి. ఆనంద్ ప్రశంసించారు.

# ఎస్‌సి పేటలో రోడ్ల మరమ్మతులు



ఉండి సెప్టెంబర్ 29 (సందేశం టైమ్స్):మండలంలోని ఎన్ఆర్‌పి అగ్రహారం పంచాయతీ పరిధిలోని ఎస్‌సి పేటలో ఇటీవల కురిసిన వర్షాలకు పాడైపోయిన రహదారులకు గ్రామ సర్పంచి సురవరపు కనకదుర్గ వెంకటాచార్యులు మరమ్మతులు చేయించారు. వర్షాల కారణంగా పలుచోట్ల రహదారులు బురదమయంగా మారి, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సర్పంచి దృష్టికి వచ్చింది. దీనిపై తక్షణమే స్పందించిన ఆమె ఇబ్బందిగా ఉన్న ప్రదేశాలలో తాత్కాలిక మరమ్మతులు చేపట్టారు. ఈ చర్యతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. గ్రామంలో ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని, వాటి పరిష్కారానికి ఎల్లప్పుడూ కృషి చేస్తానని సర్పంచి తెలిపారు.

# జడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచ్ ఎన్నికలు

# బాధ్యతాయుతంగా నిర్వహించాలి

## కలెక్టర్ తేజాస్ నంద్ లాల్ పవార్



సూర్యాపేట, సెప్టెంబర్ 29 (సందేశం టైమ్స్):జడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచ్ ఎన్నికల విధులను ఎన్నికల కమిషన్ నియమాలకు అనుగుణంగా క్రమశిక్షణతో, బాధ్యతాయుతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ తేజాస్ నంద్ లాల్ పవార్ సూచించారు.సోమవారం సమీకృత జిల్లా అధికారుల సముదాయ సమావేశ మందిరంలో ప్రీసైడింగ్ అధికారుల శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో జరగనున్న ఈ ఎన్నికల్లో ఎలాంటి తప్పులు జరగకుండా అధికారులు కఠినంగా నియమ నిబంధనలు పాటించాలన్నారు. తప్పిదాలు జరిగితే అవి ఎన్నికలపై, శాంతి భద్రతలపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉందని కలెక్టర్ హెచ్చరించారు.ప్రీసైడింగ్ అధికారులు ఎన్నికల కరదీపికను పూర్తిగా అధ్యయనం చేయాలని, సందేహాలు ఉంటే మాస్టర్ ట్రైనర్స్‌ను సంప్రదించాలని సూచించారు. ఎన్నికల ప్రారంభం నుండి బ్యాలెట్ బాక్స్ అప్పగించే వరకు జాగ్రత్తగా విధులు నిర్వర్తించాలని సూచించారు. మండలాల వారీగా పీఓలు, ఓపీఓలకు శిక్షణ ఇచ్చి ఎన్నికల ప్రక్రియను విజయవంతంగా నిర్వహించాలన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కే. సీతారామారావు, జడ్పీ సీఈవో వి.వి. అప్పారావు, డిపిఓ యాదగిరి, డీఎఫ్ఓ సతీష్, మాస్టర్ ట్రైనర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పారిశుధ్య కార్మికుల సమ్మె తాత్కాలిక వాయిదా



సెప్టెంబర్ 29 (సందేశం టైమ్స్):తణుకు తణుకు జిల్లా కేంద్ర ఆసుపత్రిలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈనెల 29వ తేదీ నుండి తలపెట్టిన సమ్మె అధికారుల హామీ మేరకు తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్లు ఎపి మెడికల్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ తణుకు శాఖ అధ్యక్షులు కోనాల భీమారావు తెలియజేశారు. తణుకు జిల్లా కేంద్ర ఆసుపత్రి ఆవరణలో భీమారావు కార్మికులను కలిసి మాట్లాడుతూ.. ఆరోగ్య శాఖ జిల్లా అధికారి డిసిహెచ్ఎస్.సూర్యనారాణ కార్మికుల సమస్యలు అక్టోబరు 1వ తేదీ నాటికి పరిష్కారం చేస్తామని, అప్పటి వరకు గడువు కావాలని కోరారని తెలిపారు. దీంతో ఈనెల 29 నుండి తలపెట్టిన సమ్మె కార్మికులతో చర్చించి తాత్కాలికంగా వాయిదా వేసినట్లు భీమారావు తెలిపారు. కార్మికుల నాలుగు నెలల వేతన బకాయిలు, 40 నెలల పిఎఫ్ బకాయిలు చెల్లించాలని, తణుకు జిల్లా కేంద్ర ఆసుపత్రి 150 పడకల స్థాయికనుగుణంగా కనీసం 60 మంది పారిశుధ్య కార్మికులను నియమించాలనే డిమాండ్స్ పరిష్కారం కోరుతూ సమ్మె నోటీసు ఇచ్చినట్లు భీమారావు తెలిపారు. అధికారులు ఇచ్చిన గడువులోగా కార్మికుల న్యాయమైన సమస్యలు పరిష్కరించకపోతే అక్టోబర్ 2వ తేదీ నుండి సమ్మెలోకి వెళ్లనున్నట్లు భీమారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెడికల్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ నాయకులు ధర్మాని పుష్పలత, మార్లపూడి వెంకటలక్ష్మి, పొలుకొండ విజయలక్ష్మి, సిహెచ్.మంగమ్మ, వి.సూరమ్మ, ఎం.బేబి, ఉల్లంపర్తి లక్ష్మి, ఎన్.చింతాలు, డి.లక్ష్మణరావు, ఎం.శ్రీను, డి.శ్రీనివాస్ పాల్గొన్నారు.

# సూర్యాపేట జిల్లాలో రెండు విడతల్లో గ్రామీణ స్థానిక సంస్థల ఎన్నికలు – కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్




## రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు సూర్యాపేట జిల్లాలో గ్రామీణ స్థానిక సంస్థల ఎన్నికలను సక్రమంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు.



సూర్యాపేట, సెప్టెంబర్ 29 (సందేశం టైమ్స్):సోమవారం రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ఐ. రాణి కుమిదిని అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, పంచాయతీరాజ్ అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా సూర్యాపేట జిల్లాకు సంబంధించిన ఎన్నికల ఏర్పాట్లను కలెక్టర్ వివరించారు.జిల్లాలో ఎన్నికలు రెండు విడతల్లో నిర్వహించనున్నట్లు తెలిపారు. మొదటి విడతలో 11 మండలాల్లో 112 ఎంపీటీసీ స్థానాలకు, రెండవ విడతలో 12 మండలాల్లో 123 ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికలు జరుగుతాయని వెల్లడించారు. గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా మొదటి విడతలో సూర్యాపేట డివిజన్‌లోని 249 గ్రామపంచాయతీలు, రెండవ విడతలో కోదాడ, హుజూర్‌నగర్ డివిజన్ల పరిధిలోని 239 గ్రామపంచాయతీలకు ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలిపారు.ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఖచ్చితంగా అమలు చేయాలని ఇప్పటికే గ్రామపంచాయతీల వరకు ఆదేశాలు జారీ చేశామని కలెక్టర్ చెప్పారు. ఆర్.ఓ, ఏఆర్.ఓలతో సమావేశం నిర్వహించామని, తగినంత సిబ్బంది, బ్యాలెట్ బాక్సులు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. స్టేజీ 1, 2 అధికారులకు శిక్షణ పూర్తయిందని, ఎన్నికల సామగ్రి పంపిణీ కేంద్రాలు, రెసిప్షన్ కేంద్రాలు గుర్తించామని వివరించారు. సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించినట్లు చెప్పారు. ఎన్నికల నిర్వహణకు తగిన బందోబస్తు, ఇంటర్‌స్టేట్ బార్డర్ చెక్‌పోస్టుల వద్ద కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తామని, జిల్లాలోని రెండు చెక్‌పోస్టులను పటిష్టం చేస్తున్నామని తెలిపారు. అదనంగా ఎఫ్ఎస్‌టి, ఎస్ఎస్‌టి బృందాలు, వెబ్‌కాస్టింగ్ ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు.ఈ నెల 30న రాజకీయ పార్టీల ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కె. సీతారామరావు, ఎస్పీ కె. నరసింహ, జెడ్పీ సీఈవో వి.వి. అప్పారావు, డిపిఓ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# అధికారం అండగా.. యథేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా

పొందూరు,సెప్టెంబర్ 29 (సందేశం టైమ్స్): జిల్లాలో ఇసుక దోపిడీ యథేచ్ఛగా కొనసాగుతోంది. నాగావళి, వంశధార నదుల్లో ఉన్న ఇసుక.. ఇళ్ల నిర్మాణాలకు అత్యంత నాణ్యమైంది. దీంతో విశాఖపట్నంతోపాటు సుదూర ప్రాంతాలకు జిల్లా నుంచి రోజూ పదుల సంఖ్యల లారీల్లో ఇసుక తరలిపోతోంది. వైసీపీ ప్రభుత్వ హయాంలో ఉన్న ధరతో పోల్చితే.. ప్రస్తుతం సగానికి సగం తగ్గింది. ఈ నేపథ్యంలో ఇసుక వినియోగం పెరగ్గా.. అదేస్థాయిలో అక్రమ రవాణా సాగుతోంది. వైసీపీ ప్రభుత్వ హయాంలో ఇసుక విక్రయాల పేరిట వినియోగదారులను దోచుకున్నారు. ఇసుక అధిక ధరకు విక్రయించడంతో సామాన్యులకు భారమై ఇళ్ల నిర్మాణాల సైతం నిలిచిపోయాయి. ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వం ఉచిత ఇసుక విధానాన్ని ప్రవేశపెట్టింది. ఈ విధానం వినియోగదారులకు కొంత ఊరట కలిగించినా.. నిర్వాహకులకు మాత్రం కాసుల పంట పండిస్తోంది. నాగావళి, వంశధార నదీతీర ప్రాంత గ్రామాల నాయకులకు ఇసుక ర్యాంపులు



రూ.కోట్లు కురిపిస్తున్నాయి. అనధికారికంగా ర్యాంపులు నిర్వహిస్తూ, భారీ టిప్పర్లతో ఇసుక అక్రమ రవాణా చేస్తూ అక్రమార్జన సాగిస్తున్నారు. ప్రభుత్వం మారినా.. ఇసుకాసురుల అక్రమాలు మాత్రం ఆగడం లేదు. ర్యాంపుల నిర్వాహకుల నుంచి కొంతమంది అధికారులు మామూళ్లు తీసుకుని.. అక్రమాలు చూసీచూడనట్టు వదిలేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. అధికారపార్టీ నాయకుల అనుచరుల ఆధ్వర్యంలో ర్యాంపులు నిర్వహిస్తుండడంతో.. తమకెందుకులే అన్న చందంగా అధికారులు వ్యవహరిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.పొందూరు మండలంలోని సింగూరు, బొడ్డేపల్లి, నెల్లిమెట్ట, బెలమాం నదీ తీర ప్రాంతాల్లో అనధికార ఇసుక ర్యాంపులు యథేచ్ఛగా కొనసాగుతున్నాయి. కూటమి నేతలు ఈ ర్యాంపులు నిర్వహిస్తున్నారు. వీటి నుంచి ఇసుకను ట్రాక్టర్లతో తరలిస్తున్నారు. కింతలి నుంచి మొదలవలస వరకు వెళ్లే రహదారికి ఇరువైపులా ఎక్కడికక్కడ నిల్వ చేస్తున్నారు.

వాటిని టిప్పర్లకు లోడ్ చేసి.. విశాఖపట్నం తదితర ప్రాంతాలకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. ర్యాంపుల నిర్వహణ విషయం మైనింగ్, పోలీస్, రెవెన్యూ అధికారులకు తెలిసినా, నిర్వాహకులు అధికారపార్టీ నేతలు కావడంతో తనిఖీలు చేసేందుకు వెనుకాడుతున్నారు. అనధికార ర్యాంపులను అడ్డుకునే సాహసం చేయడం లేదు. పైగా కొంతమంది అధికారులకు నెలవారీ మామూళ్లు అందుతున్నాయని ఆరోపణలు ఉన్నాయి. అప్పుడప్పుడూ ఇసుక ట్రాక్టర్లపై కేసులు నమోదు చేసి మమ అనిపిస్తున్నారు తప్ప.. ఇంతవరకూ ర్యాంపుల నిర్వాహకులపై కేసులు పెట్టిన దాఖలాలు లేవనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**ఆధిపత్యంలో భాగంగానే..**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జిల్లాలో అనధికారిక ఇసుక ర్యాంపులపై ఇన్నాళ్లూ అధికారులు కన్నెత్తి చూడలేదు. కాగా.. బుధవారం మాత్రం పొందూరు మండలం బొడ్డేపల్లిలో అనధికార ఇసుక ర్యాంపు, ఇసుక అక్రమ నిల్వలపై ఏకకాలంలో దాడులు చేశారు. మొత్తం 17 వాహనాలను సీజ్ చేయడం చర్చనీయాంశమైంది. కాగా కూటమి నేతల మధ్య ఆధిపత్య పోరులో భాగంగానే ఈ దాడులు చేశారనే చర్చ సాగుతోంది. స్థానిక ఎమ్మెల్యే, జిల్లాకు చెందిన ఓ కీలకనేత మధ్య విభేదాలు ఇటీవల తారస్థాయికి చేరాయి. ఈ నేపథ్యంలో జిల్లాకు చెందిన ఓ కీలక నేత ఆదేశాలతోనే అధికారులు పొందూరు మండలంలో ఇసుక ర్యాంపు, నిల్వలను తనిఖీ చేశారని పలువురు ఆరోపిస్తున్నారు. ఎరువుల తనిఖీ పేరుతో వచ్చిన జిల్లా అధికారి.. ఇసుక నిల్వలను తనిఖీ చేయడం, వెంటనే పోలీసు, మైనింగ్, విజిలెన్స్ అధికారులకు సమాచారం ఇవ్వడం.. ఆ వెంటనే కలెక్టర్ నుంచి అదేరోజు ఐదు శాఖల అధికారులతో చర్యలకు ఆదేశించడం.. ఈ ఆరోపణలకు బలం చేకూరుస్తోంది. కాగా ఇసుక అక్రమాలకు అడ్డుకట్ట వేయడం మంచిదే. కానీ, బుధవారం జరిగిన ఘటన నాయకుల మధ్య మరింత విభేదాలు పెంచేలా ఉందని పలువురు పేర్కొంటున్నారు.ఈ విషయమై మైనింగ్‌శాఖ డీడీ మోహనరావు వద్ద ప్రస్తావించగా.. 'జిల్లాలో అనధికారిక ఇసుక ర్యాంపులపై చర్యలు తీసుకుంటాం. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తనిఖీలు చేస్తున్నామ'ని తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో నేవీ ఉద్యోగి మృతి



ఎలమంచిలి, సెప్టెంబర్ 29 (సందేశం టైమ్స్):: జాతీయ రహదారిపై మండలంలోని పులపర్తి జంక్షన్ వద్ద మధ్యాహ్నాం జరిగిన రోడ్డు ప్రమాదంలో నేవీ ఉద్యోగి మృతిచెందారు. ఈ సంఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలిలా వున్నాయి.%కర్నూలు నగరంలోని కృష్ణానగర్ ప్రాంతానికి చెందిన పి.రఘురామిరెడ్డి నేవీలో ఉద్యోగం చేస్తున్నారు. కొంతకాలం నుంచి హైదరాబాద్ నగర శివారులోని అల్మాస్‌గుడ వినాయక హిల్స్‌లో నివాసం వుంటున్నారు. వ్యక్తిగత పనిమీద విశాఖపట్నం వచ్చిన ఆయన ఆదివారం మధ్యాహ్నాం ద్విచక్ర వాహనంపై జాతీయ రహదారి మీదుగా రాజమహేంద్రవరం వైపు వెళుతున్నారు. ఎలమంచిలి మండలం పులపర్తి జంక్షన్ వద్ద రోడ్డు దాటుతున్న పులి మల్లికార్జున్ అనే స్థానికుడిని బలంగా ఢీకొన్నారు. దీంతో ద్విచక్రవాహనం అదుపుతప్పి డివైర్‌ను ఢీకొన్నది. రఘురామిరెడ్డికి నుదుటిపై బలమైన గాయం కావడంతో అక్కడికక్కడే మృతిచెందారు. మల్లికార్జున్‌కు తీవ్రగాయాలయ్యాయి. ఇతనిని ఎలమంచిలి సీహెచ్‌సీకి తరలించి, ప్రథమ చికిత్స అనంతరం అనకాపల్లి ఎన్టీఆర్ ఆస్పత్రికి తరలించారు. సమాచారం అందుకున్న ఎలమంచిలి రూరల్ పోలీసులు సంఘటన స్థలానికి వచ్చి, మృతునివద్ద లభించిన ఆధారాలతో కుటుంబ సభ్యులకు ఫోన్ చేసి చెప్పారు.

# అధ్వానంగా పారిశ్రామికవాడ



**పారిశ్రామికవాడకు వెళ్లే రహదారి దుస్థితి**
**రహదారులు ధ్వంసం.. పూడుకుపోయిన కాలువలు**
**కానరాని కనీస వసతులు**

పలాస,సెప్టెంబర్ 29 (సందేశం టైమ్స్): ఇంగిలిగాం పారిశ్రామికవాడలో కనీస సౌకర్యాలు లేకపోవడంతో వ్యాపారులు ఇబ్బందిపడుతున్నా రు. అభివృద్ధి పనుల కోసం ఏటా వ్యాపారుల నుంచి పన్నుల రూపంలో నిధులు వసూళు చే స్తున్నా అందులో ఒక్క పైసా కూడా ఖర్చు చే యకపోవడంపై సర్వత్రా ఆందోళన వ్యక్తమవు తోంది. కనీసం తమ నుంచి వసూళ్లు చేస్తున్న నిధులతోనైనా అభివృద్ధి చేయండని డిమాండ్ చేస్తున్నా ఏపీఐఐసీ అధికారులు మాత్రం చూసీచూడనట్టు వ్యవహరిస్తుండడం విశేషం.పలాసకు రెండు కిలోమీటర్ల దూరంలో ఇంగిలిగాం పారిశ్రామికవాడ 25 ఏళ్ల క్రితం ఏర్పాటు చేశారు. 30 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న పారిశ్రామికవాడలో జీడి పరిశ్రమలు, జీడి ఆయల్ పరిశ్రమలు, కర్రల మిల్లులు ఉన్నాయి. నిత్యం వేలాదిమంది కార్మికులు, వందలాది వ్యాపారులకు ఉపాధి కేం ద్రంగా ఉన్నాయి. పారిశ్రామి కవాడను ఏపీఐఐసీ ఆధీ నంలో నిర్వహిస్తున్నారు. వా రి ఆధ్వర్యంలోనే రహదారు లు, కాలువలు, తాగునీరు, వి ద్యుత్ వంటి మౌలిక సదు పాయాలు కల్పించి వ్యాపారు లకు అన్నివిధాలా సహాయ కారిగా ఉండాలి. కానీ అధి కారులు మాత్రం తూతూ మంత్రంగా అభివృద్ధి చేస్తూ చేతులు దు లుపుకుంటున్నారు. ప్రసుత్తం పారిశ్రామి కవాడలో ఏ ప్రాం తంలో కూడా ర హదారులు బాగోలే వు. ప్రారంభంలోనే రోడ్డు పూర్తిగా పాడవగా, వెనుకభాగంలో రం ధ్రాలు ఏర్పడి వర్షం పడితే ఏది రోడ్డో, ఏది కా లువ అనేది తెలియక వ్యాపారులు తీవ్ర ఇ బ్బందులు పడుతున్నారు. ఇటీవల ఓ వ్యాపా రికి చెందిన వ్యాను రంధ్రాల్లో కూరుకుపోయి భారీగా నష్టం ఏర్పడింది. దీంతో పాటుగా పక్కా మురుగు కాలువలు ఏర్పాటు చేయాల్సి ఉంది. దీనికి నిర్వహణ లేకపోవడంతో కాలువ లన్నీ పూడుకుపోయాయి. తాగునీరు వసతి పూర్తిగా లేకపోవడంతో వ్యాపారులే తమ పరి శ్రమల్లో బోర్లు వేసుకొని కార్మికులకు తాగునీరు అందిస్తున్నారు. ఈ ప్రాంతంలో విద్యుత్ కొరత కూడా తీవ్రంగా ఉంది. నిత్యమూ మరమ్మతు లకు గురై ట్రాన్స్‌ఫార్మర్ల నిర్వహణ అస్తవ్యస్తం గా ఉంది. తమకు సరైన వసతులు లేవని వ్యా పారులు కోరుతున్నా అధికారులు మాత్రం ప ట్టించుకోవడం లేదు. కొత్తగా పారిశ్రామికవాడ ఏర్పాటు చేసి వ్యాపారులకు అందిస్తామని అ ధికారులు చెబుతుండడంపై సర్వత్రా విమర్శ లు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# గిట్టుబాటు కాక టమోటా రైతుల డీలా

**రవాణా ఛార్జీలైనా రావడం లేదని ఆవేదన**
**పొలాల్లోనే వదిలేస్తున్న పంట దిగుబడులు**



ఆత్మకూరు సెప్టెంబర్ 29 (సందేశం టైమ్స్): ఆత్మకూరు మండల వ్యాప్తంగా టమోటా ధరలు పూర్తిగా తగ్గిపోవడంతో రైతుల పరిస్థితి మరింత దయనీయంగా మారింది. రాత్రింబవులు శ్రమించి, పెట్టుబడులు పెట్టి పండించిన పంట, ఆశాజనకంగా దిగుబడులు వచ్చినప్పటికీ, కనీస ధర కరువయ్యారు రైతన్నలు విలవిల్లాడిపోతున్నారు. లాభాలను పక్కనపెడితే, కనీసం కూలీలు, ఖర్చులు రవాణా ఛార్జీలైనా వచ్చే పరిస్థితి లేకపోవడంతో పండిన టమోటాలను పొలాల్లోనే వదిలేస్తున్నారు. మండలంల సనప రంగంపేట తోపుదుర్తి ముట్టాల గోరిదిండ్ల పి సిద్దాపురం తదితర గ్రామాల్లో మెట్ట ప్రాంతాల్లో వందలాది మంది రైతులు ఈ ఏడాడి టమోటా సాగు చేపట్టారు.ఏటా పంట చేతికి వస్తుందన్న సమయంలో ధర పూర్తిగా తగ్గిపోవడంతో రైతులు పూర్తిగా నష్టపోతున్నారు. కిలో టమోటాలను రూ.పదికైనా అమ్ముడుపోని పరిస్థితుల్లో కూలీ, రవాణా ఛార్జీలు గిట్టుబాటు కాక దిగాలు చెందుతున్నారు. టమోటా సాగుకు వేలకువేలుగా పెట్టిన పెట్టుబడులు తిరిగిరాని పరిస్థితుల్లో తీవ్రంగా నష్టపోతున్నామని తమను ఆదుకోవాలని బాధిత రైతులు కోరుతున్నారు.




# మహిళ ఆత్మహత్య

మెరకముడిదాం,సెప్టెంబర్ 29 (సందేశం టైమ్స్): బుదరాయవలస పోలీసు స్టేషన్ పరిధిలో సోమలింగాపురం గ్రామానికి చెందిన మణిపూర్ సరస్వతి(45) అనే మహిళ చీమలమందు తాగి ఆత్మహత్య చేసుకుంది. ఎస్ఐ జె.లోకేష్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. గత మూడు సంవత్సరాలుగా సరస్వతి ఆరోగ్యం బాగోలేదు. దీంతో ఏప్రిల్ నెలలో ఆమె భర్త విశాఖపట్టణం ప్రైవేటు ఆసుపత్రికి తీసుకువెళ్లి చికిత్స చేయించారు. అయినా ఆమె ఆరోగ్యం కుదుటపడలేదు. మానసిక స్థితి కూడా బాగోలేదు. దీంతో మనస్థాపం చెందిన ఆమె ఆదివారం ఉదయం ఇంటి వద్ద ఎవరూ లేని సమయంలో చీమల మందు తాగి, ఆత్మహత్యకు పాల్పడింది. గమనించిన బంధువులు వెంటనే చీపురుపల్లి ఏరియా ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతిచెందింది.

# చర్చికి వెళ్తున్నారని గ్రామ బహిష్కరణ!

**ఇంటికి తాళం వేసిన పెత్తందార్లు**



కొత్తపట్నం (ప్రకాశం జిల్లా) :సెప్టెంబర్ 29 (సందేశం టైమ్స్): చర్చికి వెళుతున్నారనే నెపంతో ఒక కుటుంబాన్ని గ్రామం నుండి బహిష్కరించిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. బాధిత కుటుంబం కథనం ప్రకారం%ొ% ఈతముక్కల గ్రామ పంచాయతీ పరిధిలో చెంచు పాపాయిపాలెం పట్టపుపాలెంలో మాజీ సర్పంచ్ బసంగారి ప్రసాద్ తల్లి రాములమ్మ ఈతముక్కలలోని చర్చికి గత 40 సంవత్సరాల నుండి వెళ్తున్నారు. ఇది ఇష్టంలేని గ్రామ పెత్తందార్లు గత సంవత్సరం నుండి ఆ కుటుంబపై కక్షసాధిస్తున్నారు. గ్రామంలోని రచ్చబండ వద్దకు ప్రసాద్‌ను అనేకసార్లు పిలిచారు. 'మీ తల్లి చర్చికి వెళ్లడం ఆపకపోతే మీ కుటుంబాన్ని గ్రామం నుండి వెలివేస్తాం' అని హెచ్చరించారు. గత సంవత్సరం క్రిస్టమస్ నుండి పెత్తందార్ల వేధింపులు మరింత ఎక్కువయ్యాయి. రాములమ్మ ఇంటికి పైపులైను కట్ చేశారు. హేచరీలకు జెసిబి, ట్రాక్టర్ల ద్వారా వాటర్ తోలకం, ఇతర పనులను ప్రసాద్ చేస్తుంటారు. ఈ నేపథ్యంలో రెండు హేచరీ నిర్వాహకుల వద్దకు పెత్తందార్లు వెళ్లారు. ప్రసాద్‌తో నీళ్లు తెప్పించుకున్నా, జెసిబి, ట్రాక్టర్ వంటి వాటితో పనులు చేయించుకున్నా, మీ హ్యాచరీ మూసివేస్తామంటూ హెచ్చరించారు. దీంతో, భయపడ్డ హేచరీ నిర్వాహకులు ప్రసాద్‌కు పని చెప్పకపోవడంతో ఆ కుటుంబం ఉపాధి కోల్పోయింది. గ్రామానికి చెందిన ఎవరైనా పెత్తందార్ల సమక్షంలో ఇతర గ్రామస్తుల వద్ద అప్పు తీసుకోవచ్చు. ఆ విధంగా ప్రసాద్ గ్రామస్తుల వద్ద గతంలో రూ.60 వేలు అప్పు తీసుకున్నారు. వాస్తవానికి అక్టోబర్ 20వ తేదీ వరకు ఈ అప్పు చెల్లించడానికి గడువు ఉంది. కానీ, రూ.60 వేలు చెల్లించలేదనే నెపంతో ప్రసాద్ ఇంటికి పెత్తందార్లు తాళం వేశారు. తన తల్లి రాములమ్మ చర్చికి పోతుందనే ఉద్దేశంతోనే ఇంట్లో ఉన్న వ్యక్తులను బయటకు లాగి బలవంతంగా ఆదివారం ఇంటికి తాళం వేసుకొని వెళ్లారని ప్రసాద్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని కొత్తపట్నం ఎస్ఐ వి.సుధాకర్‌కు ఫోన్లో బాధితుడు తెలిపారు.

# 'కర్పూర' ధర పతనం

రాజమహేంద్రవరం ప్రతినిధి :సెప్టెంబర్ 29 (సందేశం టైమ్స్): కర్పూర రకం అరటికి డిమాండ్ కరువైంది. పండగ సీజన్‌లోనూ ధర లేకపోవడంతో అరటి రైతుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. ప్రస్తుతం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని ప్రధాన మార్కెట్లలో రైతుల నుంచి అరటి గెల రూ.200 చొప్పున వ్యాపారులు కొనుగోలు చేస్తున్నారు. గతేడాది ఇదే సమయానికి రూ.500 వరకూ ధర పలికింది. ఎగువ రాష్ట్రాల్లో దిగుబడులు ఆశాజనకంగా ఉండడంతో మన అరటికి డిమాండ్ తగ్గిందని వ్యాపారులు చెబుతున్నారు. ఈ ఏడాది వినాయక చవితి అనంతరమూ గెల రూ.500 వరకూ పలికింది. గత 15 రోజులుగా క్రమంగా తగ్గుముఖం పట్టింది. ఎకరా విస్తీర్ణంలో కర్పూర అరటి పంట సాగుకు రూ.లక్ష వరకూ పెట్టుబడి అవుతోంది. కౌలు రైతులకు మరో రూ.40 వేలు కౌలు అదనం. బాగా పండితే ఎకరాకు 500 వరకూ గెలలు వస్తాయి. ప్రస్తుతం ధర ప్రకారం ఎకరాకు రూ.90 వేల నుంచి రూ.లక్ష మాత్రమే వస్తోంది. పెట్టుబడి కూడా రావడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కౌలు రైతులకు రూ.40 వేల నుంచి రూ.50 వేల వరకూ నష్టం వస్తోంది. కనీస ధర రూ.400 ఉంటే గట్టెక్కుతామని వారు చెబుతున్నారు. ఉమ్మడి జిల్లాలో సుమారు 45 వేల ఎకరాల్లో అరటి సాగు చేస్తున్నారు. రావులపాలెం, ఆత్రేయపురం, కొత్తపేట, అంబాజీపేట మండలాల్లో విస్తారంగా అరటి సాగవుతోంది.

# పాములు, బల్లుల అక్రమ రవాణా

శంషాబాద్ రూరల్, సెప్టెంబర్ 29 (సందేశం టైమ్స్): శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో విదేశీ సరీసృపాల అక్రమ రవాణాను ఇమ్మిగ్రేషన్ అధికారులు అడ్డుకున్నారు. నగరానికి చెందిన ఓ వ్యక్తి బ్యాంకాక్ నుంచి తెల్లవారుజామున శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు చేరుకున్నాడు. అతడి కదలికలపై అనుమానం వచ్చిన అధికారులు బ్యాగులను తనిఖీ చేశారు. ఆ తనిఖీల్లో విదేశీ సరీసృపాల జాతికి చెందిన అరుదైన పాములు, బల్లులు బయటపడ్డాయి. నిందితుడిని అదుపులోకి తీసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయానికి గుర్తు తెలియని వ్యక్తి నుంచి బాంబు బెదిరింపు మెయిల్ వచ్చింది. ఈ సమాచారంతో అధికారులు వెంటనే అప్రమత్తమయ్యారు. సీఐఎస్‌ఎఫ్, సీఆర్పీఎఫ్ ప్రత్యేక బలగాలు, బాంబు, డాగ్ స్క్వాడ్‌లతో విమానాశ్రయంలోని అరైవల్స్, డిపార్చర్, పార్కింగ్ తదితర ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించారు. చివరకు ఎలాంటి బాంబు



లేదని భద్రతా బలగాలు నిర్ధారించాయి. కొంతకాలంగా విమానాశ్రయానికి ఇలాంటి వరుస బెదిరింపు మెయిల్స్ వస్తున్నాయని, వీటిపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సీరియస్‌గా ఉన్నాయని అధికారులు వెల్లడించారు.

# వ్యవసాయ కూలీ.. ఎక్సైజ్ ఎస్సైగా..

కొత్తగూడ, సెప్టెంబర్ 29 (హేలాపురి న్యూస్): సాధారణ వ్యవసాయ కుటుంబంలో జన్మించి.. వ్యవసాయ కూలీ పనులకు వెళ్తూ చదువుకున్న యువకుడు ఎక్సైజ్ ఎస్సై పోస్టు కొట్టాడు. ఆ యువకుడి పేరు.. భూక్య యాకూబ్. మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం పోలారం గ్రామానికి చెందిన భూక్య భిక్షం, భిచ్చుని దంపతులు వ్యవసాయం చేస్తూ జీవిస్తున్నారు. వారికి ఇద్దరు కుమారులు యాకూబ్, శ్రీనివాస్, కూతురు గౌషా ఉన్నారు. కష్టపడి పీజీ దాకా చదువుకున్న యాకూబ్.. తల్లిదండ్రులకు చేదోడువాదోడుగా ఉండేందుకు వ్యవసాయకూలీగా వెళ్తుండేవారు. ఎటువంటి



కోచింగ్ తీసుకోకుండానే.. హైదరాబాద్ చిక్కడపల్లిలోని సెంట్రల్ లైబ్రరీలో చదువుకుని గ్రూప్–2లో ఎస్టీ కేటగిరీలో 27వ ర్యాంకు, ఓపెన్ కేటగిరీలో 752వ ర్యాంకు సాధించి ఎక్సైజ్ ఎస్సైగా ఉద్యోగం సాధించారు. గ్రూప్–3లో సైతం ఎస్టీ కేటగిరీలో 8వ ర్యాంకు, ఓపెన్ కేటగిరీలో 644 ర్యాంకు సాధించారు.

# క్యూఆర్ కోడ్‌తోనే టికెట్ల కొనుగోలు!



సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, సెప్టెంబర్ 29 (సందేశం టైమ్స్): పండుగ సీజన్ కారణంగా రైల్వే స్టేషన్లలో పెరుగుతున్న ప్రయాణికుల రద్దీని దృష్టిలో పెట్టుకుని రిజర్వ్ చేయని జనరల్ బోగిల్లో ప్రయాణించే వారి కోసం క్యూఆర్ కోడ్ స్కానర్లను రైల్వే శాఖ అందుబాటులోకి తెచ్చింది. యూటీఎస్ అనే మొబైల్ యాప్‌ను ఉపయోగించి ప్రయాణికులు క్యూలైన్లలో వేచిచూసే అవసరం లేకుండా టికెట్లు బుక్ చేసుకోవచ్చని ఈ కొత్త కార్యక్రమాన్ని చేపట్టింది.

**పండగ సీజన్‌లో రైల్వే శాఖ నూతన ఆలోచన**

**త్వరలో రైల్వే టికెట్ బుకింగ్ కౌంటర్లు మూసివేత?**

**స్మార్ట్ ఫోన్లు లేని ప్రయాణికులకు ఇబ్బందులు**

రైల్వే సిబ్బంది ధరించే జాకెట్‌పై క్యూఆర్ కోడ్ స్టిక్కర్లు ముద్రించి ఉంటాయి. ఈ జాకెట్ ధరించి ఉన్న సిబ్బంది వద్ద నుంచి చేతిలో డబ్బు లేకపోయినా టికెట్ కొనచ్చని అధికారులు అవగాహన కల్పిస్తున్నారు. ఆర్–వాలెట్ ద్వారా టికెట్లు కోనుగోలు చేస్తే 3 శాతం బోనస్ లభిస్తుందని ప్రచారం చేస్తున్నారు. ఇలా ప్రజల్లో కొత్త విధానంపై అవగాహన కల్పించి త్వరలో టికెట్ బుకింగ్ కౌంటర్లను మూసివేయాలని అధికారులు భావిస్తున్నారు. వాటి స్థానంలో క్యూఆర్ కోడ్ లేదా ఏటీవీఎం(ఆటోమేటెడ్ వెండర్ మెషీన్) యంత్రాలను ఉపయోగించాలని పదే పదే కోరుతున్నారు. సికింద్రాబాద్, కాచిగూడ, విజయవాడ, గుంటూరు, గుంతకల్లు, తిరుపతి, నాందేడ్ రైల్వే స్టేషన్లలో దీన్ని ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్నారు. వారం రోజుల నుంచి మొదలైన ఈ కొత్త పద్ధతితో చేతిలో స్మార్ట్ ఫోన్ లేని ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నా

# పెంపుడు కుక్కలకు వ్యాక్సినేషన్ వేయించాలి

పాలమూరు/భూతత్పూర్/జడ్చర్ల/మిడ్జిల్/మూసాపేట/మహమ్మదాబాద్, సెప్టెంబర్ 29 (సందేశం టైమ్స్): ప్రతీ పెంపుడు, వీధి కుక్కలకు తప్పని సరిగా వ్యాక్సినేషన్ వేయించాలని జిల్లా పశువైద్య, పశుసంరక్షణ అధికారి డాక్టర్ మధుసూదన్‌గౌడ్ పిలుపునిచ్చారు. ప్రపంచ యాంటి రేబీస్ డే సందర్భంగా జిల్లా కేంద్రంలోని పశు వైద్య కేంద్రంలో, భూత్పూర్ మండల కేంద్రంలోని పశుసంవర్ధశాఖ ఆసుపత్రిలో జంతువులకు ఉచిత యాంటి రేబిస్ వ్యాక్సిన్ వేసి, ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లూయిస్ ఫాశ్చర్ అనే శాస్త్రవేత్త పిచ్చికుక్క కాటుకు వ్యాక్సిన్ కనుగొన్న రోజు అని, ఆయన వర్ధంతి సందర్భంగా ఈ టీకాతో జంతువుల నుంచి మనుషులకు సోకే అతి ప్రమాదకరమైన రేబీస్ వ్యాధిని నివారించవచ్చు అన్నారు. కార్యక్రమంలో డాక్టర్లు శివానందస్వామి, వెంకటేశ్, నరేష్, డాక్టర్ మధుసూదన్ పాల్గొన్నారు. జడ్చర్ల మునిసిపాలిటీ కావేరమ్మపేట పశు వైద్యకేంద్రంలో మండల పశు వైద్యాధికారి ఆధ్వర్యంలో కుక్కలకు, పిల్లులకు యాంటీ రేబిస్ వ్యాక్సిన్‌ను వేసారు. 148 కుక్కలకు, 16 పిల్లులకు వ్యాక్సిన్ వేసినట్లు డాక్టర్ ఆశారాణి తెలిపారు. మిడ్జిల్ మండల కేంద్రంలోని పశు వైద్య కేంద్రంలో డాక్టర్ అనుప శివ రాజ్ ఆధ్వర్యంలో పెంపుడు కుక్కలకు టీకాలు వేయగా, మార్కెట్ ఛైర్ పర్సన్ జ్యోతి అల్వాల్‌రెడ్డి పాల్గొన్నారు. మూసాపేట మండల కేంద్రంతో పాటు జానంపేట, వేముల, పోల్కంపల్లి పశువైద్యశాల కేంద్రాల్లో ప్రజలు రాబీస్ బారిన పడకుండా ముందు జాగ్రత్తగా పెంపుడు కుక్కలు, పిల్లులకు అంటి రాబీస్ వ్యాక్సిన్(ఏఆర్‌వీ)ను వేశారు. మహ్మమదాబాద్‌లో మండల పశువైద్యాధికారి నరేందర్‌యాదవ్ 40 కుక్కలకు రేబీస్ నివారణ టీకాలు వేశారు.

# సూసైడ్ నోట్ రాసి వైద్యుడి అదృశ్యం

మద్దూర్, సెప్టెంబర్ 29 (సందేశం టైమ్స్): కంటి వైద్యుడు ఏకంగా 17 పేజీల సూసైడ్ నోట్ రాసి అదృశ్యమైన ఘటన నారాయణపేట జిల్లా మద్దూర్‌లో చోటు చేసుకుంది. ఎస్ఐ విజయ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. దౌల్తాబాద్ మండలం గోకఫస్లావాద్ గ్రామ పరిధిలోని గోడమర్రిగడ్డతండాకు చెందిన రమేశ్ మద్దూర్‌లోని ప్రభుత్వ ఆసుపత్రి ఎదుట నేత్ర కంటి పరీక్ష ఆసుపత్రిని కొనసాగిస్తున్నాడు. ఈ క్రమంలో అప్పు విషయంలో తనకు ఇద్దరు వ్యక్తులతో తీవ్ర ఒత్తిడి ఉందని, తాను ఆత్మహత్య చేసుకోబోతున్నానని నోట్ రాసి సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేసి ఆదివారం ఉదయం నుంచి అదృశ్యమయ్యాడు. ఇది కాస్త వైరల్ కావడంతో తండ్రి దామ్లానాయక్ తన కుమారుడి అదృశ్యంపై ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి రెండు టీంలు ద్వారా విచారణ ప్రారంభించారు. రమేశ్ తమ్ముడు వినోద్ సమక్షంలో మద్దూర్‌లోని కంటి ఆసుపత్రిలో విచారించారు. రమేశ్ ఫోన్, ఓ పత్రం లభించింది. దీని ఆధారంగా విచారణ చేయగా తాను తిరుపతికి వెళ్తానని చెప్పి అదే ఆసుపత్రిలో పని చేస్తున్న చిన్న స్వామి అనే వ్యక్తితో కలిసి ఉదయం 5గంటలకు



నారాయణపేట బస్టాండ్‌లో ద్విచక్రవాహనం ద్వారా వెళ్లినట్లు గుర్తించారు. అక్కడి నుంచి ఎక్కడికి వెళ్లాడనే దానిపై సీసీ ఫుటేజ్ ద్వారా పరిశీలిస్తున్నట్లు ఎస్ఐ విజయ్‌కుమార్ తెలిపారు.

# సమస్యలకు నిలయం.. న్యూ బాలాజీనగర్

మహబూబ్‌నగర్ న్యూటౌన్ సెప్టెంబర్ 29 (సందేశం టైమ్స్): నగరపాలక సంస్థ పరిధిలోని న్యూ బాలాజీనగర్ సమస్యలకు నిలయంగా మారింది. నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో కాలనీలో కొన్ని ప్రాంతాల్లోనే సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టారు. కాలనీ చివరన ఉన్న ఇళ్ల వరకు సీసీ నిర్మించలేదు. దీంతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీనికి తోడు రోడ్డుకు ఇరువైపులా జంగిల్ కటింగ్ చేయకపోవడంతో ఇళ్లలోకి పాములు వస్తున్నాయని వాపోతున్నారు. కాలనీకి రోడ్డు నిర్మించడానికి పలుమార్లు నగరపాలక సంస్థ అధికారులు పరిశీలించినప్పటికీ నేటికీ రోడ్డు నిర్మించలేదు. రోడ్డు నిర్మాణానికి స్థానికంగా ఉన్న వ్యవసాయ పొలం యజమాని అడ్డం పడుతున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. పట్టా



పొలం ఉంటే గతంలో బీటీ నిర్మాణానికి ఎలా అనుమతించారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. స్థలం యజమానితో నగరపాలక సంస్థ అధికారులు మాట్లాడి రోడ్డు నిర్మాణ పనులు వెంటనే చేపట్టాలని కాలనీవాసులు కోరుతున్నారు. దీనికి తోడు రాత్రి వేళ మందుబాబులకు అడ్డాగా మారిందని, పోలీసులు రాత్రి వేళలో గస్తీ నిర్వహించాలని పోలీసు శాఖను మొరపెట్టుకుంటున్నారు.

# ఇంకెన్నాళ్లీ దారిద్ర్యం

సెప్టెంబర్ 29 (సందేశం టైమ్స్):భారీ వర్షాలకు రవాణా వ్యవస్థ అస్తవ్యస్తంగా మారింది. వరదల కారణంగా అనేక చోట్ల రోడ్లు దెబ్బతినగా, ఆయా రూట్లలో వెళ్లే ప్రయాణికులు నిత్యం నరకం అనుభవించాల్సిన దుస్థితి నెలకొంది. అడుగడుగునా గుంతలు పడి.. బురదమయంగా మారి అడుగు తీసి అడుగవేయలేని పరిస్థితి దాపురించింది. ఇక పలుచోట్ల వంతెనల నిర్మాణాలు నిలిచిపోగా, చిన్నపాటి వానలకే వాగులు.. వంకలు ఉప్పొంగి మారుమూల పల్లెలకు రాకపోకలు బంద్ అవుతున్నాయి. ఏళ్లకేళ్లు 'దారి'ద్ర్యం వెంటాడుతున్నా పట్టించుకునే నాథుడు లేకుండా పోయాడని, ఇకనైనా ప్రభుత్వం చొరవ చూపి రోడ్లకు మరమ్మతులు చేయించి.. బ్రిడ్జి నిర్మాణాలు చేపట్టాలని ప్రజానీకం వేడుకుంటున్నది. %నాసిరకం పనులు..తారు రోడ్డుకు పగుళ్లు

భీమిని మండల కేంద్రంలో ఇటీవల వేసిన తారు రోడ్డు పగుళ్లు తేలింది. కాంట్రాక్టర్ నాసిరకం మట్టి వాడడం.. సరిగ్గా తారు వేయకపోవడం వల్ల రోడ్డు ఇలా తయారైంది. రాజకీయ నాయకుల అండదండలుండడంతో గుత్తేదారు ఇష్టారీతిన రోడ్డు వేశాడంటూ ప్రజలు ఆరోపిస్తున్నారు. మండల కేంద్రంలో సింగిల్ రోడ్డు వేయడంతో వాహనాలు ఎదురెదురుగా వచ్చినప్పుడు ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుంది. ఇకనైనా అధికారులు స్పందించి రోడ్డుకు మరమ్మతులు చేపట్టడమేగాక.. రోడ్డు విస్తరణ పనులు నిర్వహించాలని ప్రజలు కోరుతున్నారు.

రోడ్డు సరిగా లేక.. ఆర్టీసీ బస్సు రాక..

వేమనపల్లి మండల కేంద్రం నుంచి నియోజకవర్గ కేంద్రమైన బెల్లంపల్లికి కనీసం బీటీ రోడ్డు లేకపోవడంతో ప్రజలు అవస్థలు పడుతున్నారు. 45





కిలోమీటర్ల దూరంలోనున్న బెల్లంపల్లి పట్టణానికి సరైన రోడ్డు లేక ఆర్టీసీ బస్సులు కూడా రావడం లేదు. ప్రజలు తప్పనిసరి పరిస్థితుల్లో ప్రైవేట్ వాహనాల్లో ప్రయాణించాల్సి వస్తున్నది. 2014లో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో బుయ్యారం నుంచి వేమనపల్లి వరకు 16 కిలోమీటర్ల వరకు బీటీ రోడ్డు మంజూరై పనులు పూర్తయినప్పటికీ నాగారం నుంచి మంగెనపల్లి వరకు నాలుగున్నర కిలోమీటర్ల రోడ్డుకు అటవీ అనుమతులు రాకపోవడంతో పనులు నిలిచిపోయాయి. వర్షాలు పడినప్పుడుల్లా రోడ్డంతా బురదమయంగా మారి వాహనాలు వెళ్లలేని పరిస్థితి నెలకొంది. మండల కేంద్రానికి జిల్లెడ, జక్కెపల్లి, నాగారం, సూరారం , లక్ష్మీపూర్, బద్దెంపల్లి, బమ్మెన గ్రామాల ప్రజలు వెళ్లడానికి నరకం చూడాల్సి వస్తున్నది.

ప్రాణాలకు తెగించి వాగు దాటాల్సిందే..

: కాసిపేట మండలం తిరుమలాపూర్ గ్రామానికి వెళ్లాలంటే ప్రాణాలకు తెగించి వాగు దాటాల్సి వస్తున్నదని ప్రయాణికులు చెబుతున్నారు. తిరుమలాపూర్ గిరిజనులు ఏ అవసరం వచ్చినా వాగు దాటాల్సిందే. చిన్నపాటి వర్షాలకే వాగు ఉప్పొంగుతుండడంతో గ్రామస్తులు–ఉద్యోగులు నరకం అనుభవించాల్సి వస్తున్నది. అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలకు తెగించి వాగు దాటాల్సి వస్తున్నదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.


# కడుపు నొప్పితో వస్తే కాటికి పంపించారు



పెబ్బేరు సెప్టెంబర్ 29 (సందేశం టైమ్స్): ఒక ప్రైవేట్ కార్పొరేట్ ఆసుపత్రికి కడుపు నొప్పితో వచ్చిన బాలిక వైద్యం వికటించి మృతి చెందింది. ఈ సంఘటన తెల్లవారుజామున వనపర్తి జిల్లా పెబ్బేరు మునిసిపాలిటీలోని సుభాష్ చంద్రబోస్ చౌరస్తా సమీపంలో చోటు చేసుకుంది. బాలిక కుటుంబసభ్యులు తెలిపిన వివరాల ప్రకారం... వీపనగండ్ల మండలం గోవర్ధనగిరి గ్రామంలోని దళిత కాలనీకి చెందిన రాముడు, శిరీష దంపతులకు సంగీత, రమ్య ఇద్దరు కూతుళ్లున్నారు. చిన్న కూతురు రమ్య(5)కు ఆకస్మాతుగా కడుపులో నొప్పి రావడంతో తల్లిదండ్రులు పెబ్బేరు మునిసిపాలిటీలోని ఒక ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకువచ్చారు. ఆసుపత్రి వైద్యుడు ఎలాంటి వైద్య పరీక్షలు చేయకుండానే బాలికకు రెండు ఇంజక్షన్లు ఇవ్వడంతో నోట్లోంచి నురుగును గమనించి వెంటనే ఎక్సరే తీసి మరో రెండు ఇంజక్షన్లు ఇచ్చాడు. అప్పటికి పరిస్థితి విషమించడంతో మహబూబ్ నగర్‌కు తీసుకువెళ్లండని వైద్యుడు పురమాయించి ప్రైవేట్ అంబులెన్స్ ద్వారా పంపించాడు. మహబూబ్ నగర్ ఆసుపత్రి వైద్యులు బాలికను పరిశీలించగా అప్పటికే మృతి చెందిందని వెల్లడించారు. వైద్యుడి నిర్లక్ష్యంతోనే బాలిక మృతి చెందిందని కుటుంబ సభ్యులు, బంధువులు ఆసుపత్రి ఎదుట ఆందోళన చేపట్టారు.



# క్రీడావార్తలు



## పాకిస్థాన్ కెప్టెన్ తీరు చూడండి.. రన్నరప్ చెక్కును ఎలా విసిరాడంటే..




ఆసియా కప్‌లో వరుసగా మూడు సార్లు టీమిండియా చేతిలో ఓడిపోవడాన్ని పాకిస్థానీలు జీర్ణించుకోలేకపోతున్నారు. ముందు జరిగిన రెండు మ్యాచ్‌లతో పోల్చుకుంటే ఆదివారం జరిగిన ఫైనల్ మ్యాచ్‌లోనే పాకిస్థాన్ మెరుగైన ప్రదర్శన చేసింది మ్యాచ్‌ను చివరి ఓవర్ వరకు తీసుకెళ్లింది. అయితే చివరి వరకు పోరాడి ఓడిపోవడంతో పాక్ కెప్టెన్ సల్మాన్ అఘా తీవ్ర నిరాశకు గురయ్యాడు. తన నిరాశను మైదానంలోనే చూపించాడు.మ్యాచ్ అనంతరం జరిగిన ప్రెజెంటేషన్ వేడుకలో, ఆసియన్ క్రికెట్ కౌన్సిల్ ప్రతినిధి అమీనుల్ ఇస్లాం రన్నరప్ చెక్కును సల్మాన్ అఘాకు అందజేశారు. రన్నరప్ చెక్కును అందుకున్న సల్మాన్ వెంటనే దానిని పక్కకు విసిరేశాడు . అతడి తీరుతో వేదిక మీద ఉన్న వారు షాక్‌కు గురయ్యారు. అలాగే మైదానంలోని ప్రేక్షకులు గట్టిగా అరుస్తూ అతడి చర్యపై నిరసన వ్యక్తం చేశారు. మైదానంలోని ప్రేక్షకుల వైపు చూసి నవ్వుతూ సల్మాన్ వెళ్లిపోయాడు %ఫైనల్ మ్యాచ్ ఓటమి గురించి మాట్లాడిన సల్మాన్.. ఫలితం తమకు నిరాశకు గురి చేసిందన్నాడు బ్యాటింగ్‌లో చేసిన పొరపాట్ల వల్లే మ్యాచ్‌లో ఓడిపోయినట్టు చెప్పాడు. కానీ, తమ బౌలింగ్ అద్భుతంగా ఉందని, బ్యాటర్లు తగినన్ని పరుగులు అందించి ఉంటే ఫలితం వేరేలా ఉండేదని చెప్పాడు. భవిష్యత్తులో తమ బ్యాటింగ్‌ను మెరుగుపరుచుకుంటామని, బలంగా తిరిగి వస్తామని ఆశాభావం వ్యక్తం చేశాడు.

## అసలైన ట్రోఫీలు నా దగ్గరే ఉన్నాయి.. చరిత్రలో ఇదే తొలిసారేమో: సూర్యకుమార్ యాదవ్




ఆసియా కప్‌లో టీమిండియా చరిత్ర సృష్టించింది. ఒకే టోర్నీలో పాకిస్థాన్‌ను మూడు సార్లు ఓడించింది. తొమ్మిదోసారి ఆసియా కప్ చేజిక్కించుకుంది. అయితే మ్యాచ్ అనంతరం దుబాయ్ మైదానంలో హైడ్రామా చోటు చేసుకుంది. ఆసియా క్రికెట్ కౌన్సిల్ హెడ్ అయిన పీసీబీ చీఫ్ మొహ్సిన్ నఖ్వీ చేతుల మీదుగా విజేత అయిన టీమిండియా ట్రోఫీ తీసుకోవాలి. అయితే నఖ్వీ చేతుల మీదుగా ట్రోఫీ తీసుకునేందుకు టీమిండియా నిరాకరించింది తన చేతుల మీదుగా ట్రోఫీ తీసుకోవడానికి టీమిండియా నిరాకరించడంతో మైదానం నుంచి నఖ్వీ వెళ్లిపోయారు . వెళ్లిపోతూ తనతో పాటు ఆసియా కప్ ట్రోఫీని, టీమిండియా ఆటగాళ్లకు ఇవ్వాల్సిన పతకాలను కూడా పట్టుకెళ్లిపోయారు. నఖ్వీ తీరుపై చాలా విమర్శలు వచ్చాయి. ప్రెస్ కాన్ఫరెన్స్‌కు హాజరైన సూర్యకుమార్ యాదవ్ ఈ ఘటనపై స్పందించాడు. 'ఒక టోర్నీలో విజేతగా నిలిచిన జట్టు ట్రోఫీ అందుకోకపోవడం నేనిప్పటివరకు చూడలేదు. మేం దీనిని చాలా కష్టపడి సాధించాం. ట్రోఫీ లేకపోయినా మేం ఛాంపియన్లం అని అందరికీ తెలుసు. అయినా డ్రెస్సింగ్ రూమ్‌లో మొత్తం 14 ట్రోఫీలు నాతోనే ఉన్నాయి. సహచర ఆటగాళ్లే నా రియల్ ట్రోఫీలు' అని సూర్య పేర్కొన్నాడు

%'నఖ్వీ చేతుల మీదుగా ట్రోఫీ తీసుకోవద్దని మాకు ఎవరి నుంచీ ఆదేశాలు రాలేదు మైదానంలో మేమే ఆ నిర్ణయం తీసుకున్నాం. విజేతలుగా నిలిచన తర్వాత సంబరాలు చేసుకునేందుకు మేం గంటన్నర పాటు ఎదురుచూశాం. ట్రోఫీ అందుకోలేకపోయినా మాకేం బాధగా లేదు. ఈ టోర్నీ ఎన్నో జ్ఞాపకాలను మిగిల్చింది. చాలా సంతోషంగా తిరిగి వెళ్తున్నాం. ఆసియా కప్‌లో ఇప్పటివరకు నాకు వచ్చిన మ్యాచ్ ఫీజును భారత ఆర్మీ కోసం ఇవ్వాలని నిర్ణయించుకున్నా' అంటూ సూర్య పేర్కొన్నాడు.

## బుమ్రా జెట్ సెలబ్రేషన్స్.. రవూఫ్‌పై సూపర్ రివేంజ్..

మైదానంలో ఎప్పుడూ ప్రశాంతంగా కనిపించే టీమిండియా స్పీడ్‌స్టర్ జస్ప్రీత్ బుమ్రా ఆదివారం పాకిస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో తనదైన సెలబ్రేషన్‌తో ఆకట్టుకున్నాడు గత మ్యాచ్‌లో పాక్ ఆటగాళ్లు వ్యవహరించిన తీరుకు గట్టి రిటార్ట్ ఇచ్చాడు. గత మ్యాచ్‌లో పాకిస్థాన్ బౌలర్ హరిస్ రవూఫ్ మైదానంలో వివాదాస్పద సంజ్ఞలతో టీమిండియా ఫ్యాన్స్‌ను రెచ్చగొట్టిన సంగతి తెలిసిందే. 6-0 అంటూ తన చేతులతో చూపించి రెచ్చగొట్టాడు.గత మ్యాచ్‌లో వివాదాస్పదంగా ప్రవర్తించిన రవూఫ్‌పై తాజా మ్యాచ్‌లో బుమ్రా పగ తీర్చుకున్నాడు. బుమ్రా వేసిన అద్భుతమైన యార్కర్‌కు రవూఫ్ క్లీన్ బౌల్డ్ అయ్యాడు. అనంతరం బుమ్రా కూల్‌గానే జెట్ సెలబ్రేషన్స్ ) చేసుకున్నాడు. ఇండియన్ రాఫెల్ జెట్ ఫైటర్స్ పాకిస్థాన్ ఎయిర్ బేస్‌ను ధ్వంసం చేసి సురక్షితంగా తిరిగి వచ్చినట్టు తన చేతితో చూపించాడు. దీంతో బుమ్రా సెలబ్రేషన్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. బుమ్రాపై ఫ్యాన్స్ ప్రశంసలు కురిపిస్తున్నారు.




ఆదివారం దుబాయ్ వేదికగా జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో పాకిస్థాన్‌పై టీమిండియా థ్రిల్లింగ్ విక్టరీ సాధించింది. తెలుగు కుర్రాడు తిలక్ వర్మ అసమాన పోరాటంతో పాకిస్థాన్‌ను ఐదు వికెట్ల తేడాతో ఓడించి విజయ కేతనం ఎగురవేసింది. ఈ టోర్నీలో భారత్ చేతిలో వరుసగా మూడు సార్లు పాకిస్థాన్ ఓడిపోయింది. అయితే మ్యాచ్ ఫలితం అనంతరం మైదానంలో హైడ్రామా చోటు చేసుకుంది. దీంతో ట్రోఫీ లేకుండానే టీమిండియా ఆటగాళ్లు వెనుదిరిగారు.

## ఆసియా కప్ ట్రోఫీని తీసుకునేందుకు నిరాకరించిన భారత్

ఇంటర్నెట్ డెస్క్: దుబాయ్‌లో రాత్రి జరిగిన ఆసియా కప్ ఫైనల్ మ్యాచ్ గెలిచిన అనంతరం ట్రోఫీని తీసుకునేందుకు భారత జట్టు నిరాకరించి సంచలన నిర్ణయం తీసుకుంది. ట్రోఫీని పాకిస్తాన్ మంత్రి, ఆసియా క్రికెట్ కౌన్సిల్ అధ్యక్షుడిగా ఉన్న మోసిన్ నఖ్వీ చేతుల మీదుగా ఇస్తుండంతో, తీసుకునేందుకు భారత ఆటగాళు నిరాకరించారు. %ఆసియాకప్ ట్రోఫీ, మెడల్స్ తీసుకోకుండా టీమ్ఇండియా దూరంగా ఉండిపోవడంతో భారత్.. ట్రోఫీని నిరాకరించినట్లు ప్రెజెంటేటర్ ప్రకటించారు. ఈ సంచలన నిర్ణయంతో గ్రౌండ్‌కు తీసుకొచ్చిన ట్రోఫీని వెనక్కి తీసుకెళ్లారు. భారత ఆటగాళ్లు ట్రోఫీ లేకుండానే సెలబ్రేషన్స్ చేసుకున్నారు.ఆసియా కప్ ఫైనల్ అనంతరం నిర్వహించిన ప్రెస్ కాన్ఫరెన్స్‌లో భారత కెప్టెన్ సూర్య ట్రోఫీని తీసుకోకపోవడంపై స్పందించారు.. తన కెరీర్‌లో ఒక విజేత జట్టు ట్రోఫీని నిరాకరించడం బహుశ ఇదే మొదటిసారి




కావచ్చని సూర్య అన్నారు. ట్రోఫీ తీసుకునేందుకు తాము అర్హులమైనప్పటికీ తిరస్కరించినట్లు చెప్పాడు.ఇక, పాక్ జట్టుకు భారత ఆటగాళ్లు షేక్ హ్యాండ్స్ ఇవ్వకపోవడం, ఆసియా కప్ ట్రోఫీ తీసుకోకపోవడానికి కారణాలపై పాక్ జర్నలిస్టు అడిగిన ప్రశ్నలకు సమాధానాలను సూర్య దాటవేశాడు. మ్యాచ్ అనంతరం ప్రెజెంటేషన్ కార్యక్రమంలోనూ భారత స్కిప్పర్ సూర్యకుమార్ యాదవ్ మాట్లాడకపోవడం విశేషం.

## విజయ తిలకం తిలక్ వర్మ వీరోచిత పోరాటం

ఇది కదా అసలు సిసలు మజా అంటే.. ఆసియాకప్ ఫైనల్లోనూ దాయాది పాకిస్థాన్ ప్రత్యర్థిగా నిలిచిన వేళ.. ముచ్చటగా మూడోసారి టీమిండియా తిరుగులేని పంచ్ ఇస్తుంటే.. అంతకు మించిన ఆనందం భారత క్రీడాభిమానికేముంటుంది. అయితే 146 పరుగుల స్వల్ప ఛేదనలో సూర్య సేన ఓ దశలో 20/3 స్కోరుతో కష్టాల్లో పడింది. ఈ దెబ్బకు అందరికీ ఫలితంపై ఏ మూలో సందేహం. కీలక ఫైనల్లో తడబాటు తప్పదా? అనిపించింది. కానీ క్లిష్టంగా మారిన పిచ్‌పై తెలుగు తేజం తిలక్ వర్మ చూపిన తెగింపు వహ్వా అనిపించక మానదు. ఆఖరి ఓవర్ వరకు పట్టుదలగా నిలిచిన తను భారత్ ఖాతాలో తొమ్మిదో టైటిల్‌ను వేసి దేశాన్ని సంబరాల్లో ముంచాడు..దుబాయ్: ఆసియాకప్ టీ20 టోర్నమెంట్‌లో భారత క్రికెట్ జట్టు చాంపియన్‌గా నిలిచింది. బౌలర్లు విశేషంగా రాణించిన చోట.. బ్యాటర్లు కాస్త తడబడినా తిలక్ వర్మ (53 బంతుల్లో 3 ఫోర్లు, 4 సిక్సర్లతో 69 నాటౌట్) అజేయంగా నిలిచాడు. తద్వారా పాకిస్థాన్‌కు వరుసగా మూడో ఓటమిని రుచి చూపిస్తూ భారత్ 5 వికెట్ల తేడాతో గెలిచింది. అలాగే టోర్నీలో ఆడిన ఏడు మ్యాచ్‌ల్లోనూ గెలిచి కప్‌ను గెలవడం విశేషం. ఆదివారం జరిగిన ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్‌కు దిగిన పాకిస్థాన్ 19.1 ఓవర్లలో 146 పరుగులకు ఆలౌటైంది. ఓపెనర్లు సాహిబ్‌జాదా ఫర్హాన్ (38 బంతుల్లో 5 ఫోర్లు, 3 సిక్సర్లతో 57), ఫఖర్ జమాన్ (35 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్సర్లతో 46), సయీమ్ అయూబా (14) మాత్రమే ఫర్వాలేదనిపించగా.. ఎనిమిది మంది బ్యాటర్లు సింగిల్ డిజిట్‌కే పరిమితమయ్యారు. స్పిన్నర్లు కుల్దీపనకు నాలుగు.. అక్షర్, వరుణ్, పేసర్ బుమ్రాలకు రెండేసి వికెట్లు దక్కాయి. ఆ తర్వాత ఛేదనలో భారత్ 19.4 ఓవర్లలో 5 వికెట్లకు 150 పరుగులు చేసి గెలిచింది. దూబే (22 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్సర్లతో 33), శాంసన్ (21 బంతుల్లో 2 ఫోర్లు, 1 సిక్స్‌తో 24) సహకరించారు. అష్రాఫ్‌కు మూడు వికెట్లు దక్కాయి.

పాక్ విధించిన స్వల్ప ఛేదనలో భారత్‌కు ఆరంభంలోనే గట్టి ఝలక్‌లు తగిలినా తిలక్ వర్మ ఎదురొడ్డి నిలిచాడు. అతడికి శాంసన్, దూబే సహకరించారు. తాజా టోర్నీలో ఎదురు లేకుండా సాగిన ఓపెనర్ అభిషేక్ (5)ను కట్టడి చేయడంలో ఈసారి పాక్ బౌలర్లు సఫలమయ్యారు. రెండో ఓవర్‌లో పేసర్ అష్రాఫ్ స్లోబాల్‌ను సిక్సర్‌గా మలిచే ప్రయత్నంలో తను క్యాచ్ అవుటయ్యాడు. ఇక తర్వాతి ఓవర్‌లోనే కెప్టెన్ సూర్య (1) క్యాచ్‌ను కెప్టెన్ సల్మాన్ అద్భుతంగా పట్టేశాడు. దీనిపై రివ్యూ కోరినా ఫలితం లేకపోయింది. పేసర్ షహీన్ ఈ వికెట్ తీశాడు. అటు పెద్దగా




ఆకట్టుకోలేకపోతున్న ఓపెనర్ గిల్ (12) ఈ క్లిష్ట పరిస్థితిలో నిలుస్తాడని ఆశించినా అతడూ నిరాశపరిచాడు. అష్రాఫ్ ఓవర్‌లోనే మిడాఫ్‌లో రౌఫ్‌కు క్యాచ్ ఇచ్చాడు. దీంతో తొలి నాలుగు ఓవర్లలోనే జట్టు 3 వికెట్లు కోల్పోయింది. అప్పటికి స్కోరు 20 పరుగులే కావడం గమనార్హం. అయితే ఈ దశలో తిలక్-శాంసన్ జోడీ ఆదుకునే ప్రయత్నం చేసింది. ఆరో ఓవర్‌లో తిలక్ 4,6తో 11 రన్స్ రావడంతో పవర్‌ప్లేలో జట్టు 36/3తో నిలిచింది. కానీ పిచ్ పరిస్థితిని బట్టి వీరు రిస్కీ షాట్లకు వెళ్లకుండా, అడపాదడపా బౌండరీలతో పరుగులను రాబట్టారు. తొమ్మిదో ఓవర్‌లో శాంసన్ క్యాచ్‌ను తలత్ జారవిడిచాడు. స్పిన్నర్లు అబ్రార్, సయీమ్ ఓవర్లలో వీరు చెరో సిక్సర్‌తో ఆకట్టుకున్నారు. కానీ చక్కగా కుదురుకున్న ఈ జోడీని 13వ ఓవర్‌లో అబ్రార్ విడదీశాడు. శాంసన్ క్యాచ్‌ను ఫర్హాన్ పట్టేయడంతో నాలుగో వికెట్‌కు 57 పరుగుల కీలక భాగస్వామ్యం ముగిసింది. డెత్ ఓవర్లలో తిలక్-దూబే ద్వయం జోరు పెంచింది. 15వ ఓవర్‌లో అతడి 4,6.. దూబే 4తో 17 రన్స్ వచ్చాయి. తర్వాతి ఓవర్‌లోనే దూబే సిక్సర్ బాదగా తిలక్ 41 బంతుల్లో అర్ధసెంచరీ పూర్తి చేశాడు. కానీ 17వ ఓవర్‌లో పేసర్ షహీన్ కేవలం ఆరు పరుగులే ఇచ్చి ఉత్కంఠ పెంచాడు. అయితే దూబే సిక్సర్‌తో 18వ ఓవర్‌లో 13 రన్స్ వచ్చాయి. 19వ ఓవర్‌లో దూబే అవుటైనా.. ఆఖరి ఓవర్‌లో 10 రన్స్ కావాల్సిన వేళ తిలక్ 6, రింకూ (4 నాటౌట్)తో మ్యాచ్‌ను అద్భుతంగా ముగించారు.

## ట్రోఫీతో పారిపోయిన పాకిస్థాన్ క్రికెట్ చీఫ్.. విజయం తర్వాత మైదానంలో హైడ్రామా..




ఆదివారం దుబాయ్ వేదికగా జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో పాకిస్థాన్‌పై టీమిండియా థ్రిల్లింగ్ విక్టరీ సాధించింది . తెలుగు కుర్రాడు తిలక్ వర్మ అసమాన పోరాటంతో పాకిస్థాన్‌ను ఐదు వికెట్ల తేడాతో ఓడించి విజయ కేతనం ఎగురవేసింది. ఈ టోర్నీలో భారత్ చేతిలో వరుసగా మూడు సార్లు పాకిస్థాన్ ఓడిపోయింది. అయితే మ్యాచ్ ఫలితం అనంతరం మైదానంలో హైడ్రామా చోటు చేసుకుంది. పాకిస్థాన్ క్రికెట్ బోర్డ్ చీఫ్ మొహ్సిన్ నఖ్వీ వ్యవహరించిన తీరు విమర్శలపాలవుతోంది ఆసియా క్రికెట్ కౌన్సిల్ హెడ్ అయిన నఖ్వీ చేతుల మీదుగా విజేత అయిన టీమిండియా ట్రోఫీ తీసుకోవాలి. అయితే నఖ్వీ చేతుల మీదుగా ట్రోఫీ తీసుకునేందుకు టీమిండియా నిరాకరించింది. దీంతో నఖ్వీ పాకిస్థాన్ క్రికెటర్లకు మెడల్స్ అందించారు. నఖ్వీకి బదులుగా ఎమిరేట్స్ క్రికెట్ బోర్డ్ వైస్ చైర్మన్ అయిన ఖలీద్ అల్ జరూరీ చేతుల మీదుగా ట్రోఫీ తీసుకుంటామని టీమిండియా చెప్పింది. అయితే అందుకు నఖ్వీ నిరాకరించారు. తానే టీమిండియా ఆటగాళ్లకు మెడల్స్, ట్రోఫీ ఇవ్వాలనుకున్నారు %టీమిండియా అందుకు నిరాకరించడంతో మైదానం నుంచి నఖ్వీ వెళ్లిపోయారు వెళ్లిపోతూ తనతో పాటు ఆసియా కప్ ట్రోఫీని, టీమిండియా ఆటగాళ్లకు ఇవ్వాల్సిన పతకాలను కూడా పట్టుకెళ్లిపోయారు. అయితే నఖ్వీకి అలా చేసే అధికారం లేదని, అతడి తీరు క్రీడా స్ఫూర్తికి విరుద్ధంగా ఉందని బీసీసీఐ సెక్రటరీ దేవజిత్ సైకియా విమర్శించారు. నవంబర్‌లో దుబాయ్‌లో జరగనున్న ఐసీసీ కాన్ఫరెన్స్‌లో ఈ విషయంపై నిరసన తెలియజేస్తామని అన్నారు.

# బిజినెస్



## స్థిరంగా బంగారం ధరలు..
## ఈ రోజు బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయంటే..




బంగారం ధర రోజూ పెరుగుతూ సరికొత్త రికార్డులను నమోదు చేస్తోంది. భౌగోళిక రాజకీయ అనిశ్చితుల నేపథ్యంలో పెట్టుబడిదారులు సురక్షిత ఆస్తుల వైపు మొగ్గు చూపుతుండడంతో బంగారానికి డిమాండ్ పెరుగుతోంది . డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి క్షీణిస్తుండడం కూడా బంగారం పెరుగుదలకు కారణంగా కనిపిస్తోంది. ఈ నేపథ్యంలో ఈ రోజు (సెప్టెంబర్ 29న) 24 క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర 1, 15, 470కి చేరింది. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. రూ. 1, 05, 840కి చేరింది ఢిల్లీలో 24 క్యారెట్ల పసిడి రేటు 10 గ్రాములకు రూ. 1, 15, 620కి చేరుకోగా, 22 క్యారెట్ల గోల్డ్ ధర 10 గ్రాములకు రూ. 1, 05, 990కి చేరుకుంది. ఇక హైదరాబాద్, విజయవాడలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 1, 15, 470కి చేరుకోగా, 22 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ రేటు రూ. 1, 05, 840కి చేరింది . వెండి ధరలు నిన్నటితో పోల్చుకుంటే స్థిరంగా కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో దేశంలోని ప్రధాన నగరాల్లో ఉన్న బంగారం, వెండి రేట్లను ఇప్పుడు తెలుసుకుందాం .

## రూ 2000 కోట్లతో చార్జింగ్ స్టేషన్ల ఏర్పాటు

**దేశవ్యాప్తంగా 72,300 స్టేషన్లుబీ నోడల్ ఏజెన్సీగా భెల్.. కేంద్రం మార్గదర్శకాలు జారీ**




న్యూఢిల్లీ: విద్యుత్ వాహనాల వ్యాప్తికి సమస్యగా మారిన చార్జింగ్ స్టేషన్ల విస్తరణకు కేంద్ర ప్రభు త్వం చర్యలు చేపట్టింది. ఇందుకోసం ప్రభుత్వ నిర్వహణలో రూ.2,000 కోట్ల పెట్టుబడితో దేశవ్యాప్తంగా 72,300కు పైగా చార్జింగ్ స్టేషన్లు ఏర్పా,టు చేయాలని నిర్ణయించింది. దీనికి సంబంధించి కొన్ని మార్గదర్శకాలు జారీ చేసింది. పీఎం-ఈ డ్రైవ్ కింద ఏర్పా టు చేసిన రూ.10,900 కోట్ల ప్రత్యేక నిధి నుంచి ఈ పథకానికి అవసరమైన రూ.2,000 కోట్లు ఖర్చు చేస్తారు. భెల్‌ను ఈ చార్జింగ్ స్టేషన్ల ఏర్పాటుకు నోడల్ ఏజెన్సీగా నియమించారు.

ప్రధాన మార్గదర్శకాలు

ప్రభుత్వ కార్యాలయాలు, నివాస సముదాయాలు, ఆస్పత్రులు, విద్యా సంస్థల్లో ఏర్పాటు చేసే ఈవీ చార్జింగ్ స్టేషన్లకు పూర్తి సబ్సిడీ.

కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు, ప్రభుత్వ రంగ సంస్థల నిర్వహణ కింద నగరాలు, రహదారులు, రైల్వే స్టేషన్లు, విమానాశ్రయాలు, ఓడ రేవులు, పెట్రోల్ బంకుల వద్ద ఏర్పాటు చేసే చార్జింగ్ స్టేషన్ల యంత్ర పరికరాలపై 70% నుంచి 80% సబ్సిడీ.

నగరాల్లోని రోడ్లు, షాపింగ్ మాల్స్, మార్కెట్ కాంప్లెక్స్‌ల వద్ద ఏర్పాటు చేసే చార్జింగ్ స్టేషన్ల పరికరాల ధరపై 80్ర వరకు సబ్సిడీ.

బ్యాటరీ స్వాపింగ్, బ్యాటరీ చార్జింగ్ స్టేషన్ల ఏర్పాటుకు 80్ర వరకు సబ్సిడీ.

నిబంధనల అమలు, పనితీరు ఆధారంగా సబ్సిడీ విడుదల.

పది లక్షల కంటే ఎక్కువ జనాభా ఉన్న నగరాలు, స్మార్ట్ నగరాలు, మెట్రోతో అనుసంధానమైన పట్టణాలు, రాష్ట్రాల రాజధానులు, జాతీయ, రాష్ట్ర రహదారులు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో చార్జింగ్ స్టేషన్ల ఏర్పాటుకు ప్రాధాన్యత.

## మరో పావు శాతం రెపో కోత




**ఎస్‌బీఐ రీసెర్చ్ అంచనా , నేటి నుంచి ద్రవ్య విధాన కమిటీ భేటీ , బుధవారం ఆర్‌బీఐ పాలసీ**

ముంబై: ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా అధ్యక్షతన ద్రవ్య విధాన కమిటీ (ఎంపీసీ) నేటి నుంచి మూడు రోజుల పా టు భేటీ అవుతోంది. వచ్చే రెండు నెలల పాటు అమలులో ఉండే ద్వైమాసిక ద్రవ్య, పరపతి విధానాన్ని బుధవారం మల్హోత్రా ప్రకటించనున్నారు. అయితే ఈ సారి కూడా కీలక రెపోరేటును ఎంపీసీ యథాతథంగా ప్రస్తుత 5.5 శాతం వద్దే ఉంచుతుందా లేక మరో పావు శాతం తగ్గిస్తుందా అనే అంశంపై ఆర్థిక నిపుణుల్లో భిన్నాభిప్రాయాలు వెలువడుతున్నాయి. ఎస్‌బీఐ రీసెర్చి మాత్రం రెపోరేటును ప్రస్తుత 5.5 శాతం నుంచి 5.25 శాతానికి కుదించే అవకాశం ఉందని అంచనా వేసింది. రిటైల్ ద్రవ్యోల్బణం ఆర్‌బీఐకి ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యం 4్ర కన్నా దిగువనే ఉండడం ఇందుకు ప్రధానంగా దోహదం చేస్తుందని తెలిపింది. క్రిసిల్ ప్రధాన ఆర్థికవేత్త ధర్మకీర్తి జోషి కూడా ఇదే అభిప్రాయం వ్యక్తం చేశారు.

మళ్లీ యథాతథ స్థితే !

రిటైల్ ద్రవ్యోల్బణం అదుపులోనే ఉన్నప్పటికీ ఈ సారి కూడా రెపోరేటును యథాతథంగా 5.5 శాతం వద్ద కొనసాగించే అవకాశమే ఎక్కువనే వాదన కూడా వినిపిస్తోంది. అంతర్జాతీయ ఉద్రిక్తతలు, ట్రంప్ సుంకాల ప్రభావంపై ఇంకా ఒక అంచనాకు రాలేకపోవడం ఇందుకు కారణమని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. 'అక్టోబరు 1న వెలువడే భేటీలోనూ ఎంపీసీ రెపోరేటులో మార్పులు చేసే అవకాశం తక్కువ. ప్రస్తుతం అంత అవసరం సైతం లేదు' అని బ్యాంక్ ఆఫ్ బరోడా (బీఓబీ) ప్రధాన ఆర్థికవేత్త మదన్ సబ్నవిస్ అభిప్రాయం వ్యక్తం చేశారు. జీఎస్‌టీ 2.0 నేపథ్యంలో రిటైల్ ద్రవ్యోల్బణం పెద్దగా పెరిగే ప్రమాదం లేకపోవడం, జీడీపీ వృద్ధి రేటుకూ ఢోకా లేకపోవడం కూడా ఆర్‌బీఐ నిర్ణయాన్ని ప్రభావితం చేస్తుందన్నారు. ఇక్రా ప్రధాన ఆర్థికవేత్త అదితి నాయర్ కూడా ఇదే అభిప్రాయం వ్యక్తం చేశారు.

## స్విట్జర్లాండ్‌లో రుద్రాక్షకు భలే డిమాండ్

న్యూఢిల్లీ: భారతీయ ఆధ్యాత్మికతకు ప్రతీక అయిన రుద్రాక్షలు ఇప్పుడు అంతర్జాతీయ వెల్‌నెస్ మార్కెట్‌లో కీలక స్థానం ఏర్పడింది. ప్రధానంగా స్విట్జర్లాండ్‌లో భారతీయ ప్రవాసులే కాకుండా, స్థానిక ప్రజలు కూడా రుద్రాక్షల కోసం విపరీత మైన ఆసక్తి కనబరుస్తున్నారు. ఇదిభారత ఎగుమతిదారులకు అద్భుతమైన అవకావమని అధికారులు చెబుతున్నారు. వచ్చే నెల 1 నుంచి అమలులోకి రానున్న ఇండియా-ఈఎఫ్‌టీఏ వాణిజ్య, ఆర్థిక భాగస్వామ్య ఒప్పందం (టీఈపీఏ).. ఇందుకు ప్రధాన దోహదకారి కానుందని అధికారులంటున్నారు. 2024-25లో భారత్ రూ.0.97 కోట్ల విలువైన రుద్రాక్షను ఎగుమతి చేసింది. ప్రవాస భారతీయులే కాకుండా స్థానిక స్విస్ ప్రజల్లో వెల్‌నెస్, యోగాపై పెరుగుతున్న ఆసక్తిని ఆసరా చేసుకుని జ్యూరిచ్‌లోని యోగా ఆన్‌లైన్ స్టోర్లు, వెల్‌నెస్ దుకాణాలు శరీరాన్ని చల్లబరిచే శక్తి కలిగిన ఉత్పత్తులుగా రుద్రాక్షకు ప్రచారం కల్పిస్తున్నాయి. ఒక్కో మాలను 50



స్విస్ ఫ్రాంకులకు (దాదాపు రూ.4,659) విక్రయిస్తున్నాయి.

## ఆటుపోట్లకు అవకాశం



దేశీయ స్టాక్ మార్కెట్ ఈ వారం తీవ్ర ఆటుపోట్లకు లోనయ్యే అవకాశముంది. ఇప్పటికే ఏడు వరుస సెషన్లలో ప్రధాన సూచీలు పతనమవుతూ వచ్చాయి. ఒకవైపు ట్రంప్ టారిఫ్ ప్రకటనలు, మరోవైపు ఎఫ్ఐఐలు వెళ్లిపోతుండడం, భౌగోళిక-రాజకీయ పరిణామాలు ఇందుకు కారణం. సానుకూల సెంటిమెంట్ నెలకొంటే మళ్లీ కొనుగోళ్లు పెరగొచ్చు. ప్రస్తుతం నాన్ ఫెర్రస్ మెటల్స్, ఐరన్ అండ్ స్టీల్, ఇన్‌ఫ్రా, ఆటోమొబైల్, పవర్ సెక్టార్లో కాస్త మూమెంటమ్ కనిపిస్తోంది.

స్టాక్ రికమెండేషన్స్

గోద్రేజ్ ఆగ్రో: ఈ ఏడాది జూలై నుంచి ఈ షేర్ డౌన్‌ట్రెండ్‌లో పయనిస్తూ మరోసారి కీలక మద్దతు స్థాయికి చేరుకుంది. గత శుక్రవారం 4.09్ర లాభంతో రూ.715 వద్ద ముగిసిన ఈ కౌంటర్లో మదుపరులు స్వల్పకాల వ్యూహంతో రూ.700పై స్థాయిలో కొనుగోలు చేయవచ్చు. రూ.825 టార్గెట్ పెట్టుకోవాలి. స్టాప్‌లాస్ :రూ.675.

టీవీఎస్ మోటార్స్: కొన్ని నెలలుగా అప్‌ట్రెండ్‌లో కొనసాగుతున్న ఈ షేరు ప్రస్తుతం పుల్‌బ్యాక్ అయింది. కీలక 20 ఈఎమ్ఏ వద్ద కదలాడుతోంది. రిలేటివ్ స్ట్రెంత్ బాగుంది. ఈ సెక్టార్‌పై సానుకూల ప్రభావం ఉంది. గత శుక్రవారం రూ.3,414 వద్ద ముగిసిన ఈ కౌంటర్లో మదుపరులు రూ.3,550 టార్గెట్ ధరతో రూ.3,400 శ్రేణిలో పొజిషన్ తీసుకోవచ్చు. స్టాప్‌లాస్ : రూ.3,370.

మ్యాక్స్ హెల్త్: జీవితకాల గరిష్టానికి చేరాక ఈ షేర్లలో దిద్దుబాటు మొదలై ఇప్పటికే 15్ర మేర పతనమైంది. పరిస్థితులు అనుకూలిస్తే మళ్లీ పుంజుకోవచ్చు. గత శుక్రవారం రూ.1123 వద్ద ముగిసిన ఈ కౌంటర్లో మదుపరులు స్వింగ్ ట్రేడ్ చేయొచ్చు. రూ.1250/1300 టార్గెట్ ధరతో రూ.1100 శ్రేణిలో పొజిషన్ తీసుకోవచ్చు. స్టాప్‌లాస్ : రూ. 1070.

మహీంద్రా అండ్ మహీంద్రా ఫైనాన్స్: కొన్ని నెలలుగా సైడ్‌వేస్‌లో చలిస్తున్న ఈ షేర్లలో రిలెటివ్ స్ట్రెంత్ పుంజుకుంటోంది. గత శుక్రవారం రూ.279 వద్ద ముగిసిన ఈ కౌంటర్లో ఇన్వెస్టర్లు రూ.340 టార్గెట్ ధరతో రూ.270 స్థాయిలో ప్రవేశించవచ్చు. స్టాప్‌లాస్ : రూ.250.

ఏయూ బ్యాంకు: జూలై నుంచి క్రమంగా దిద్దుబాటుకు లోనైన ఈ షేర్లు ప్రస్తుతం పుంజుకుంటున్నాయి. రిలెటివ్ స్ట్రెంత్ మెరుగవుతోంది. గత శుక్రవారం రూ.743 వద్ద ముగిసిన ఈ కౌంటర్లో మదుపరులు రూ.840 టార్గెట్ ధరతో రూ.740/720 శ్రేణిలో పెట్టుబడి పెట్టవచ్చు. స్టాప్‌లాస్ : రూ. 700.

## ఈ వారంలో రెండు ఐపీఓలు




న్యూఢిల్లీ: ఈక్విటీ మార్కెట్లో ఈ వారం రెండు ప్రాథమిక పబ్లిక్ ఇష్యూలు (ఐపీఓ) విడుదల కానున్నాయి. అహ్మదాబాద్‌కు చెందిన సుబా హెూటల్స్ ఇష్యూ సోమవారం ప్రారంభమై బుధవారం ముగుస్తుంది. కోవర్కింగ్ విభాగంలోని వియ్ వర్క్ ఇష్యూ వచ్చే శుక్రవారం ప్రారంభమై అక్టోబరు 7వ తేదీన ముగుస్తుంది. రూ.75.47 కోట్ల సమీకరణ లక్ష్యంగా మార్కెట్లోకి వస్తున్న సుబా హెూటల్స్ షేరు ధర శ్రేణిని రూ.105-111గా ప్రకటించింది. %వియ్ వర్క్ పూర్తిగా ఆఫర్ ఫర్ సేల్ (ఓఎఫ్ఎస్) విధానంలో ఇష్యూ జారీ చేస్తోంది. ఈ కంపెనీ బెంగళూరు, పూణె, హైదరాబాద్, గురుగ్రామ్, నోయిడా, ఢిల్లీ, చెన్నై నగరాల్లో కార్యాలయాలు నిర్వహిస్తోంది.స్పిరిట్ తయారీ కంపెనీ ఆల్కోబ్రూ డిస్టిలరీస్, ఫిన్‌టెక్ కంపెనీ పే నియర్‌బై, ప్రెసిషన్ కాంపోనెంట్స్ తయారీదారు ఎంఐఎం, కేబుల్ తయారీలోని లేజర్ పవర్ అండ్ ఇన్‌ఫ్రా, డిజిటల్/ఐటీ కన్సల్టింగ్ రంగంలోని సీఎసఎం టెక్నాలజీసతో పాటు బిహారీ లాల్ ఇంజనీరింగ్ కంపెనీలు ఐపీఓల జారీకి అనుమతి కోరుతూ సెబీకి దరఖాస్తు సమర్పించాయి.

## టెక్ వ్యూ 24600 దిగువన మరింత బలహీనం

నిఫ్టీ గత వారం మొత్తం ఐదు రోజులూ ఎడతెరిపి లేని డౌన్‌ట్రెండ్‌లో ట్రేడయి 670 పాయింట్ల నష్టంతో గత శుక్రవారం 24,650 వద్ద ముగిసింది. ర్యాలీ అనంతరం మూడు వారాలుగా బలమైన కరెక్షన్‌లో ట్రేడవుతుండడం మరింత అప్రమత్త సంకేతం. గత వారం ఊహించిన దాని కన్నా ఎక్కువ కరెక్షన్ సాధిండమే కాకుండా కీలక స్థాయి 25,000 కన్నా దిగజారింది. భారీ అమ్మకాల ఒత్తిడి కారణంగా మిడ్‌క్యాప్-100 సూచీ 2,700 పాయింట్లు, స్మాల్‌క్యాప్-100 సూచీ 940 పాయింట్ల మేరకు నష్టపోయాయి. మార్కెట్లో ప్రధాన ట్రెండ్ బలహీనంగానే ఉంది. గత వారం నిట్టనిలువుగా పతనమైనందు వల్ల టెక్నికల్ రికవరీకి ఆస్కారం ఉంది. ట్రెండ్‌లో సానుకూలత కోసం ముందుగా మార్కెట్ స్థిరపడాలి. కన్సాలిడేషన్‌కు ఆస్కారం ఉంది.

%బుల్లిష్ స్థాయిలు: మైనర్ రికవరీ బాట పట్టినట్టయితే భద్రత కోసం మైనర్ నిరోధం 24,800 వద్ద నిలదొక్కుకోవాలి. ప్రధాన నిరోధం 25,000. ఇదే స్వల్పకాలిక నిరోధం కావడం వల్ల ఇక్కడ నిలదొక్కుకోవడం తప్పనిసరి.బేరిష్ స్థాయిలు: మైనర్ మద్దతు స్థాయి 24,600 వద్ద నిలదొక్కుకోవడంలో విఫలం కావడం మరింత బలహీనత సంకేతం. ప్రధాన మద్దతు స్థాయి 24,300. ఇక్కడ కూడా విఫలమైతే మరింత బలహీనత ప్రదర్శిస్తుంది. ప్రధాన స్వల్పకాలిక మద్దతు స్థాయి 24,000.బ్యాంక్ నిఫ్టీ: ఈ సూచీ కూడా గత వారంలో డౌన్‌ట్రెండ్‌లో ట్రేడయి ఈ నెలకు కనిష్ఠ స్థాయి 54,400 వద్ద ముగిసింది. ప్రధాన నిరోధ స్థాయి 55,000. ప్రధాన మద్దతు స్థాయి 54,000. భద్రత కోసం ఇక్కడ నిలదొక్కుకుని తీరాలి. విఫలమైతే మరింత బలహీనపడుతుంది. అప్రమత్తత తప్పదు.

పాటర్న్: మార్కెట్ దీర్ఘకాలిక సైడ్‌వేస్ ట్రెండ్‌లో ఉంది. గత కొద్ది నెలలుగా స్వల్పకాలిక ఎగుడు దిగుడులు, డౌన్‌ట్రెండ్ పాటర్న్‌లు ఏర్పడ్డాయి. సానుకూలత కోసం 25,000 వద్ద "అడ్డంగా ఏర్పడిన రెసిస్టెన్స్ ట్రెండ్‌లైన్" కన్నా పైన నిలదొక్కుకోవాలి.టైమ్: ఈ సూచీ ప్రకారం గురువారం తదుపరి మైనర్ రివర్సల్ ఉండవచ్చు.

TGTEL/25/A0348 TITLE: Sandhesham Times 3-82,Ananthagiri, Singavaram, SURYAPET, Telangana,508 206 Gmail : sandeshamtimes@gmail.com Website:https://sandeshamtimes.com Publisher Press (Name & Address) SUNDAY PRINTING PRESS 3-4297,SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADHESH-522 006